రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నవతెలంగాణ-నల్గొండటౌన్

దైవదర్శనానికి వెళ్ళివస్తూ ఓ మహిళ తిరిగిరాని లోకాలకు వెళ్ళింది. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆర్పీరోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ అక్కడికక్కడే మృతిచెందింది. వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. కనగల్ మండలం బొమ్మేపల్లి గ్రామానికి చెందిన దాసకమ్మ (28) దంపతులు తమ కుమారుడు శివతో కలిసి శనివారం ఉదయం బైక్‌పై చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలకు వెళ్లారు. స్వామివారి దర్శనం అనంతరం ఇంటికి తిరిగి పయనమయ్యారు. మార్గమధ్యలో బైక్ నల్లగొండ పట్టణంలోని ఆర్పీరోడ్డులోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సమీపానికి చేరుకోగానే వెనకాలే వస్తున్న టిప్పర్ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న లక్ష్మమ్మ టిప్పర్ టైర్ల కిందపడగా భర్తకోటేష్, కుమారుడు శివలు మరోవైపు పడిపోయారు. ఈ ప్రమాదంలో లక్ష్మమ్మ అక్కడికక్కడే మృతి చెందగా భర్త ,కుమారుడికి స్వల్పగాయాలయ్యాయి.మృతురాలి సోదరుడు జానయ్య ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

1

ఆదివారం ఫిబ్రవరి 18, 2024 www.navatelangana.com

అభివృద్ధి పనులను పునరుద్ధరించాలని వినతి

నవతెలంగాణ-చండూరు

మున్సిపాలిటీలో ఆగిపోయిన అభివృద్ధి పనులను పునరుద్ధరించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో శనివారం ఆర్డీవో దామోదర్‌రావు, తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని నల్గొండ రోడ్డులో ఉన్న భారత్ పెట్రోల్ బంక్ నుండి హైదరాబాదు రోడ్డు డాన్ బోస్కో జూనియర్ కాలేజ్ వరకు రోడ్డుకు ఇరువైపులా నిలిచిన మురుగు కాలువలు పూర్తి చేయాలన్నారు. రోడ్లు గుంతలు గుంతలుఉండడంతో చిన్న చిన్న ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని న్నారు. అధికారులు స్పందించి త్వరగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోమటి వీరేశం, పందుల సత్యం గౌడ్ తడకమల్ల శ్రీధర్ ,పిన్నింటి నరేందర్ రెడ్డి, పెసర్ల హరీష్, కిరణ్ కుమార్ రెడ్డి, రామ లింగం,చేరుపల్లీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా...

శివపార్వతుల కళ్యాణం

- స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు
- పోటెత్తిన భక్త జనం
- దారులన్నీ చెరువుగట్టుకే
- భారీగా పోలీసు బందోబస్తు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ రాష్ట్రంలోని అత్యంత ప్రాధాన్యత కలిగి కోరుకున్న వారికి కొంగుబంగారంగా నిలుస్తున్న నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలో తెలంగాణ శ్రీశైలంగా పిలువబడే ప్రముఖ శైవక్షేత్రం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ క్షేత్రంలో వార్షిక బ్రహోత్సవాలలో భాగంగా శనివారం తెల్లవారుజామున శివపార్వతుల కళ్యాణం కనుల పండువగా సాగింది. రథసప్తమి రోజున శివపార్వతుల కళ్యాణం జరగడం ఇక్కడి విశేషం. అందులో భాగంగానే శుక్రవారం అర్ధరాత్రి నుంచి కళ్యాణ తంతు ప్రారంభమై శనివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు మాఘశుద్ధ గడియాల్లో శ్రీ పార్వతి సమేత జడల రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు

శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం చెరువుగట్టు వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం జరిగిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వం తరుపున స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, పుష్ప దంపతులు పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలు అందజేశారు. కళ్యాణం అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పూజలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణానికి ఆలయ అధికారుల ఆధ్వర్యంలో శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి కళ్యాణాన్ని వేదాక్షర సరస్వతి బిరుదాంకితులు అల్లవరపు సుబ్రహ్మణ్యదీక్షితవదాని, నీలకంఠ శివాచార్య, ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ అర్చకుల పర్యవేక్షణలో వేద మంత్రోచ్చారనల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను వృషభ వాహనంపై ఆలయం పురవీధుల గుండా అశేష భక్త సంద్రం వీక్షిస్తుండగా ఊరేగింపుగా కళ్యాణ మండపంలో ఆసీనులుగా చేసి మాఘ శుద్ధ సప్తమి గడియాల్లో స్వామి అమ్మవారులకు కళ్యణ తంతును పూర్తి చేశారు.

పోటెత్తిన భక్త జనం...

శ్రీ పార్వతి ఎడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన శివపార్వతుల కళ్యాణాన్ని వీక్షించించడానికి అంతర్ రాష్ట్రాల నుంచి సుమారు లక్షకు పైగా భక్తులు హాజరయ్యారు. కళ్యాణాన్ని ఎక్కడికక్కడ తిలకించడానికి విశ్రాంతి ప్రాంతాలలో దేవాలయ అధికారులు భారీ ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులు స్వామిఅమ్మవారులకు వడి బియ్యం,తలంబ్రాలను సమర్పించడానికి కిలోమీటర్ల మేర బారులు తీరి క్రమ పద్ధతిలో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కళ్యాణానికి శివసత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వేల సంఖ్యలో వచ్చిన శివసత్తులు స్వామి అమ్మవారులకు ప్రత్యేకంగా అలంకరించిన బుట్టలలో వడిబియ్యం, వస్త్రాలను ఊరేగింపుగా తీసుకొచ్చి సమర్పించారు.

దారులన్నీ చెరువుగట్టుకే..

శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం చెరువుగట్టు ఆలయం హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి 65 సమీపాన ,నార్కట్ పల్లి -అద్దంకి రాష్ట్ర రహదారిపై ఉండడంతో దారులన్నీ చెరువుగట్టుకే అన్నట్టుగా వందల సంఖ్యలో కార్లు వేల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తో ఆర్టీసీ బస్సులు కిక్కిరిసిపోయాయి. కళ్యాణ మహోత్సవం తంతు ఉదయం 5, 30 నిమిషాల వరకే పూర్తి అయింది. ఉదయం 7 గంటల తర్వాత భక్తుల సంఖ్య విపరీతంగా పెరిగింది.

భారీగా పోలీసు బందోబస్తు

చెరువుగట్టు వార్షిక బ్రహ్మోత్సవాలు వీక్షించడానికి అంతర్ రాష్ట్రాల నుంచి వస్తున్న భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు చోటుచేసుకోకుండా నల్లగొండ డి.ఎస్.పి శివరామిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ చందన దీప్తి సూచన మేరకు 10 50 మంది పోలీస్ సిబ్బందితో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. స్వామివారికి తలంబ్రాల బియ్యం సమర్పించుకునేందుకు ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేయడం. కళ్యాణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతరం సీసీ కెమెరాల పర్యవేక్షణతో పాటు మైక్స్ ద్వారా భక్తులకు సూచనలు చేశారు

చెరువుగట్టుకు రెండో ఘాటు రోడ్డు

రోడ్డు భవనాల సినీ ఫోటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

చెరువుగట్టు వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం తెల్లవారుజామున జరిగిన స్వామి వారి కళ్యాణం మమోత్సవానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ. అతి త్వరలో ముఖ్యమంత్రి సీఎంను రేవంత్ రెడ్డిని గుట్టకు తీసుకువచ్చి చెరువుగట్టుకు రెండో ఘాటు రోడ్డుతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. మూడు నెలల్లో ఉదయ సముద్రం ప్రాజెక్టు నింపి రైతులకు నీరు అందిస్తామన్నారు.మొదటి విడతలో 60 వేల ఎకరాలకు నీటి విడుదల చేస్తామన్నారు. అదే రోజు మహాత్మాగాంధీ యూనివర్సిటీ, చెర్వుగట్టులో సీఎం రేవంత్ రెడ్డిచే సమీక్ష ఉంటుందని పేర్కొన్నారు. .చెర్వుగట్టుకు రెండో ఘాట్ రోడ్డు, భక్తులు నిద్రించేందుకు మౌలిక వసతులు కల్పిస్తాం.జిల్లాలో ప్రస్తుతం నీళ్ల లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.రాబోయే కాలంలో బ్రాహ్మణ వెల్లంల, ఎస్ఎల్ బీసీ, డిండి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం.ప్రజలు పాడి పంటలతో సంతోషంగా ఉండాలని కరోనా లాంటి మహమ్మారి మళ్లీప్పుడూ రాకుండా ఆరోగ్యంగా ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు చెప్పారు..ప్రజా ప్రభుత్వంలో ప్రజల సమస్యలు పరిష్కరించి పేదల గుండెల్లో ఉంటామని అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో నల్లగొండ ఆర్డీఓ రవి, డీఎస్పీ శివరామిరెడ్డి , నార్కట్ పల్లి సీఐ కే నాగరాజు, తహసీల్దార్ ఎల్ వెంకటేశ్వరరావు, ఎస్సై నర్ర అంతి రెడ్డి, ఎండిఓ ఉమేష్, దేవాదాయ సహాయ కమిషనర్, ఆలయ కార్యనిర్మాణాధికారి నవీన్ కుమార్, నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాసరెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉష య్య,, వడ్డే భూపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ నేతగాని కృష్ణ, రేగట్టే నరసింహారెడ్డి, శశిధర్ రెడ్డి, భరత్, రమేష్, రాజశేఖర్ రెడ్డి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.







పాఠశాల స్థలం అమ్మకానికి స్లాట్ బుక్

- తరగతి గదుల కోసం నిర్మించిన బేస్మెంట్ కూల్చివేత
- గ్రామస్తుల ఫిర్యాదుతో ఆగిపోయిన రిజిస్ట్రేషన్
- పాఠశాల స్థలానికి సంబంధించిన రికార్డులు లేవంటున్న ఎంఈఓ
- పాఠశాల స్థలాన్ని, రెవిన్యూ రికార్డులు పరిశీలించిన చండూరు ఆర్డీవో
- పాస్ పుస్తకం రద్దు, స్థలం విద్యాశాఖకు అప్పగింతకు ఆదేశం

నవతెలంగాణ - నాంపల్లి



అధికారుల నిర్లక్ష్యం, శాఖల మధ్య సమన్వయ లోపంతో ఒక గ్రామంలోని పాఠశాల భవనాన్ని కూల్చివేసి స్థలాన్ని అమ్మేసే ప్రయత్నం గ్రామస్తుల ఫిర్యాదుతో అసలు విషయాలు వెలుగు చూశాయి. నాంపల్లి మండలంలోని చిట్టెంపహాడ్ గ్రామంలో సర్వేనెంబర్ రెండులో డిపిఈపి నిధులతో ఒక భవనాన్ని పాఠశాలను నిర్మించి 1999లో అప్పటి హోం శాఖ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి చేతుల మీదుగా పాఠశాలను ప్రారంభించారు. ఈ పాఠశాలను ఇదే గ్రామానికి చెందిన ముమ్మడి రామ్ రెడ్డి అనే సివిల్ కాంట్రాక్టర్ తనకు సొంత భూమిని ప్రభుత్వానికి సర్వేనెంబర్ 2లో 13 గుంటలు విరాళంగా ఇచ్చి తనే కాంట్రాక్టు తీసుకుని పాఠశాల భవనాన్ని నిర్మించాడు. ఈ 13 గుంటల భూమిలో పాఠశాల భవనంతో పాటుగా అప్పుడే మరో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం నాలుగు గదుల బేస్మెంట్ కూడా నిర్మించారు. సకాలంలో బిల్లులు రాకపోవడంతో అదనపు గదుల నిర్మాణ పనులు ముందుకు సాగలేదు. అదే స్థలంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్, మధ్యాహ్న భోజనం కోసం వంటగది, కృష్ణ నీటి కోసం మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం కూడా చేశారు. 2018 రెవిన్యూ రికార్డులు భూప్రక్షాళన సందర్భంగా ధరణి రికార్డులలో ఈ 13 గుంటల భూమిని పాఠశాల కోసం విరాళం ఇచ్చిన భూ దాత అయిన ఉమ్మడి రామ్ రెడ్డి భార్య ముమ్మడి చంద్రకళ పేరున రెవిన్యూ శాఖ నుండి ధరణి పట్టాదారు పాసుపుస్తకం 13 గుంటలకు జారీ చేశారు. ఈ పాస్ పుస్తకాన్ని ఆసరాగా చేసుకున్న ఆమె ఆ స్థలంలో నిర్మించిన నిర్మాణాలతో కలుపుకొని మొత్తం 13 గుంటల భూమిని అమ్మటానికి 30 లక్షల రూపాయలకు అదే గ్రామానికి చెందిన అబ్బనబోయిన లక్ష్మయ్య అనే వ్యక్తితో ఒప్పందం కుదుర్చుకుంది. ఐదు లక్షల రూపాయలు భయానగా తీసుకొని ఆ స్థలంలో అదనపు తరగతి గదుల కోసం నిర్మించిన బేస్మెంటును తొలగించి చుట్టూ రాతి కడీలను వేశారు. ఈ విషయంపై గ్రామస్తులు కొందరు బేస్మెంట్ తొలగించిన వారిని నిలదీయడంతో నిర్మాణాలను వదిలేసి ఖాళీ స్థలాన్ని 8 గుంటలు మాత్రమే కొనుగోలుదారునికి ఇస్తామని భూమి తగ్గినప్పటికీ మొత్తం 30 లక్షలు ఇవ్వాల్సిందే అని కొనుగోలుదారునికి చెప్పింది. అతను దానికి ఒప్పుకోకపోవడంతో వారు ఆ ఎనిమిది గంటల భూమిని వేరొక వ్యక్తి అమ్మడానికి ఎక్కువ ధరకు మాట్లాడుకుని రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేశారు.

ఇదిలా ఉండగా భూమి పట్టా కలిగిన వ్యక్తి, మండల విద్యాధికారి ఇద్దరూ ఒక ఒప్పందం కుదుర్చుకొని మండల విద్యాధికారి ఈ పాఠశాల స్థలానికి సంబంధించిన రికార్డులు మా వద్ద ఎలాంటివి లేవు కాబట్టి ముమ్మడి చంద్రకళ పాఠశాల కోసం ఐదు గుంటల భూమిని ఇస్తున్నారు.. మిగతా 8 గంటల భూమిని వారు ఎవరికైనా అమ్ముకోవచ్చును దానికి మా విద్యాశాఖకు ఎలాంటి అభ్యంతరం లేదని మండల తహసిల్దార్ కు నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం ఇచ్చారు. పాఠశాలను, పాఠశాల స్థలాన్ని కాపాడాల్సిన ఒక మండల విద్యాధికారి పాఠశాల బేస్మెంటును కూల్చివేసినవారిపై చర్యలకు పై అధికారులకు తెలియజేయకుండా ఏకంగా పాఠశాల స్థలాన్ని అమ్ముకోవడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తులకు మద్దతు ఇస్తూ ధృవీకరణ పత్రం ఇవ్వడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేశారు. ధరణిలో ప్రభుత్వ స్థలాలను నమోదు చేయాలని జిల్లా అధికారులు అన్ని శాఖల అధికారులను ఆదేశించినట్లుగా అధికారులు చెబుతున్నారు. అలాంటప్పుడు ఈ పాఠశాలను నాంపల్లి మండల ఎంఈఓ ఎందుకు ప్రభుత్వ స్థలంగా ధరణిలో నమోదు చేయించలేదని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఇదంతా గమనించిన చిట్టెంపహాడ్ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తహసీల్దార్ కు ఫిర్యాదు చేయడంతో ఆయన రిజిస్ట్రేషన్ నిలిపివేశారు. కొందరు ప్రజా ప్రతినిధులు, చిట్టెంపహాడ్ గ్రామానికి చెందినవారు కొందరు తహసీల్దారును రిజిస్ట్రేషన్ చేయాలని ఒత్తిడి చేస్తూ ఉండడంతో అదే గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం చండూరు రెవిన్యూ డివిజనల్ అధికారి దామోదర్ రావు శనివారం చిట్టెంపహాడ్ పాఠశాలను సందర్శించి పాఠశాల భవనం, ఎస్సీ కమ్యూనిటీహాల్ ను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి రికార్డులను, వారి వద్ద ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలను, ఆమె భర్త రామ్ రెడ్డి మరణం అనంతరం వారు ఏ విధంగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందినారు అని పూర్తిగా రికార్డులను పరిశీలించారు. ఆ స్థలంలో నిర్మాణాలు ఉన్నందున ఆ స్థలాన్ని పట్టామార్పిడి చేయకూడదని ఎలాంటి రిజిస్ట్రేషన్లు జరుపకూడదని తహసీల్దార్ గుగులోతు దేవాసింగ్ ను ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలకు చెందిన స్థలాన్ని సర్వేనెంబర్ 2ఇ1 లో 13గుంటల పట్టాదారు పాసుపుస్తకం రద్దు చేయాలని చెప్పారు. ఆస్థలం 13గుంటలు పూర్తిగా పాఠశాలకు చెందుతుందని తెలిపారు. రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ దేవరపల్లి దయాకర్ రెడ్డి గ్రామపంచాయతీ సిబ్బందితో పాఠశాల స్థలంలో అక్రమంగా నాటిన రాతికడీలను తొలగించేశారు. ఈ 13గుంటల స్థలం పాఠశాలకు మాత్రమే చెందుతుందని ఇతర వ్యక్తులకు ఎలాంటి హక్కులు లేవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జలంధర్ రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ లచ్చిరెడ్డి, చిట్టంపహాడ్ తాజా మాజీ సర్పంచ్ అబ్బనబోయిన చంద్రమౌళి, బుషిపాక సంజీవ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నాకు న్యాయం చేయాలి

భూమి కొనుగోలు చేసిన వ్యక్తి(అబ్బనబోయిన లక్ష్మయ్య):



గ్రామంలో సర్వేనెంబర్ 2 లో తన స్వాధీనంలో ఉన్న సొంత భూమి అని చెప్పి ముమ్మడి చంద్రకళ అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులతో కలిసి 13 గుంటల భూమికి 30 లక్షల రూపాయలు ఒప్పందం చేసుకుని నా వద్ద నుండి 5 లక్షల రూపాయలు భయానగా తీసుకున్నారు. అది ఇప్పుడు ప్రభుత్వ భూమి అని తెలిసింది నన్ను మోసం చేసిన వారిని శిక్షించి నాకు న్యాయం చేయాలి.

కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లి లో ఉన్న గోదాములో ఏర్పాటు చేయనున్న ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు.శనివారం ఆమె జిల్లా ఎస్పీ చందన దీప్తి, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, సంబంధిత అధికారులతో కలిసి అని శెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న గోదాములో ఏర్పాటు చేయనున్న కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటు చేసే కౌంటింగ్ కేంద్రంలో 7 నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ నిర్వహిస్తున్నందున అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలనిసూచించారు.ఇదివరకే 6 స్ట్రాంగ్ రూములు ఉండగా మరో స్ట్రాంగ్ రూమును ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలోఅడిషనల్ ఎస్పీ నాయక్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, పంచాయతీరాజ్ డిఈ నాగయ్య, ట్రాన్స్కో అధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో స్వరక్ష డే

నవతెలంగాణ-పెదవూర

మండలంలోని చలకుర్తి అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఐసిడిఎస్ సూపర్ వైజర్ గౌసియా బేగం స్వరక్ష డే నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాలు, బేటీ బచావో,బేటీ పఢావో కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీటీచర్ ఆశావర్కులు, గ్రామం లో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శాంత, ఆయా పద్మ, హెల్త్ సూపర్ వైజర్ రేణుక, ఏఎన్ ఎం చంద్రకళ పాల్గొన్నారు.

యాదాద్రి పవర్‌ప్లాంట్‌లో ...

ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ



నవతెలంగా-మిర్యాలగూడ

మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ దామరచర్ల మండలంలోని వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రిథర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుపై ఈ నెల 20న రెండోసారి నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాట్లను శనివారం ఎస్పీ చందనాదీప్తి పరిశీలించారు.సుమారు రూ.36 వేల కోట్ల తో నిర్మించనున్న యాదాద్రిథర్మల్ పవర్ ప్రాజెక్టుపై కేంద్రపర్యావరణ, హరితట్రిబ్యునల్ కొన్ని అభ్యంతరాలను లేవనెత్తి పూర్తిస్థాయి అనుమతులు ఇవ్వాలంటే మరోసారి ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహించాలంటూ పేర్కొన్న నేపథ్యంలో ఈనెల 20న ప్రజాభిప్రాయ సేకరణ కోసం జెన్‌కో అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. థర్మల్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం విలువైన తమ భూములను కోల్పోయిన రైతులు కొందరు తమకు పరిహారం అందలేదంటూ, అనర్హులకు పరిహారం అందజేశారంటూ కొన్నేండ్లుగా అనేక ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా పూర్తిస్థాయి పరిహారం అందజేయాలంటూ ఆర్డీఓ కార్యాలయం చుట్టూ ఇంకా రైతులు తిరుగుతూనేఉన్నారు. ఈ నెల 20న జరిగే ప్రజాభిప్రాయ సేకరణలో తమ సమస్యలను, డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకుపోతామంటూ తాళ్లవీరప్పగూడెం, వీర్లపాలెం, నరసాపురం, పుట్టలగడ్డ, శాంతినగర్ తదితర గ్రామాల ప్రజలు కొందరు పేర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో ప్రజాభిప్రాయ సేకరణ సజావుగా సాగేందుకు ఎస్పీ ఆధ్వర్యంలో పకడ్బందీ చర్యలు చేపట్టేలా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ ప్రజాభిప్రాయ సేకరణలో పోలీసులు నిర్వహించాల్సిన విధివిధానాలపై అధికారులకు తగుసూచనలు చేసినట్టు తెలిసింది.బారీకేడ్ల ఏర్పాటు, ఎంతమంది సిబ్బందిని కేటాయించాలనే విషయాలతోపాటు, ఘర్షణలకు పాల్పడే వారిపై ముందస్తు చర్యలకు సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు,వైటీపీఎస్ విజిలెన్స్ డీఎస్పీ ఇ.రవీందర్, సీఐ కర్నాకర్, రూరల్ సీఐ వీరబాబు, ఎస్టీఎఫ్ అధికారులు, జెన్‌కో ఎస్ఈ సమయ్య, బుచ్చయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

గొప్ప నాయకుడు కేసీఆర్

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం మాజీ సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా నకిరేకల్ లో కేసీఆర్ ఫొటోతో ఉన్న భారీ కేక్ ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచ స్థాయికి చాటిచెప్పిన మహనీయుడు కే సీ ఆర్ అని , నియోజకవర్గ ప్రజల తరపున కేసిఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్‌రాచకొండ శ్రీనివాస్ గౌడ్, జెడ్పీటీసీలు మాద ధనలక్ష్మీ నగేష్ గౌడ్, తరాల బలరాం, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, మండల అధ్యక్షులు మారం వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు పోతుల రవీందర్, చౌగోని సైదులు, చౌగోని లక్ష్మణ్, రాచకొండ సునీల్, పల్లె విజయ్, నాయకులు సిల్వేరు ప్రభాకర్, పిండెం సదానందం, నడికుడి వెంకటేశ్వర్లు, దైద పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

పీఏపల్లి :మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను శనివారం ఎంపీపీ వంగాల ప్రతాప రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వై. వల్లప రెడ్డి అధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి టీ. పరమేష్ యాదవ్, నాయకులు పి.రంగా రెడ్డి, బి మహేందర్, జే.వెంకటేశ్వర్లు, జే. స్వామి నాయక్,వై.యాదగిరి, బి.కొండల్ యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆ పార్టీ మండల అధ్యక్షులు తోటకూరి శంకర్ ఆధ్వర్యంలో మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపాశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి,వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేశం,బ్యాంక్ చైర్మన్ పందుల యాదయ్య,మాజీ సర్పంచులు నల్ల యాదయ్య,కుంభం నరసమ్మ మాధవరెడ్డి,భీమనపల్లి ఎంపీటీసీ సిలువేరు విష్ణు,గ్రామ శాఖ రాపోలు యాదగిరి,పందుల రాములు,చెరుకు శ్రీరామ్,పందుల కృష్ణ,గోపీ,శంకర్,శేఖర్,ఈశ్వర్,తదితరులు, పాల్గొన్నారు.

నాంపల్లి : మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం యువకులకు క్రికెట్, వాలీబాల్ ఆటల సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఏడుదొడ్ల ప్రభాకర్ రెడ్డి, బొల్లంపల్లి వెంకటేశ్వర్లు, నాంపల్లి సత్తయ్య, నక్క చంద్రశేఖర్, కడారి శ్రీశైలం యాదవ్, నడింపల్లి యాదయ్య, అందుగుల యాదయ్య, నాంపల్లి హనుమంతు, భాషిపాక రామన్న, సంగం గణేష్, పంగ కొండయ్య, కర్నే యాదయ్య, సపావట్ సర్దార్ నాయక్, గౌరు కిరణ్, గంజి సంజీవ, ఎదుళ్ళ యాదగిరి, కర్నాటి మహాత్మ, గుండెబోయిన సత్తయ్య, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ పుట్టినరోజు వేడుకలు చిట్యాల మున్సిపాలిటీతో పాటు మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో చిట్యాల పట్టణంలోని కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు . అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో గోధుమ గడ్డ జలంధర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య గౌడ్, పెద్దకాపర్తి మాజీ సర్పంచ్ మర్రి జలంధర్ రెడ్డి, పొట్లపెల్లి చిన్న స్వామి,రూపని యాదయ్య, గోపగోని నరసింహ గౌడ్, యువజన నాయకులు బొలుగూరి సైదులు, బోయ స్వామి, మాధగోని రామకృష్ణన్ నరేష్, రాచమల్ల నరేష్ చిక్కుడు సందీప్, రూపాని నరసింహ, నగేష్, వెంకన్న, శ్రీను, మల్లేష్, దిలీప్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



చిట్యాలటౌన్

సీసీరోడ్డు నిర్మాణపనులు ప్రారంభం

నవతెలంగాణ-మోతె

మండలపరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామంలోని రాచకొండ వారి వీధిలో శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బట్టిపెల్లి నాగమల్లయ్య తాటికొండ సోమిరెడ్డి, కారింగుల జానయ్య ,కన్మంతరెడ్డి వెంకట్‌రెడ్డి, కోల లింగయ్య, నిమ్మల నర్సిరెడ్డి, బత్తిని శ్రీను, రాచకొండ సోమయ్య, కోలరవి, బట్టిపల్లి మధుసూదన్, వెంపటి లక్ష్మారెడ్డి బత్తిని లక్ష్మయ్య పాల్గొన్నారు.



నూతన ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నూతనకల్

నూతనకల్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జూకూరి సైదులును శనివారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు లింగాల రామ చంద్రయ్య, లింగాల వెంకన్న, పసుల వెంకన్న,నారగాని యాక స్వామి, పసుల రవియాదవ్, లింగాల గోపి, అనంతులనాగయ్య తదితరులు పాల్గొన్నారు.





డీఎస్పీ రవిని కలిసిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాకేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ జి.రవిని శనివారం సీపీఐ(ఎం) జిల్లా నాయకత్వం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించింది.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో శాంతిభద్రతలను కాపాడి, రాజకీయాలకతీతంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు.గతంలో ఈ ప్రాంతం నుండి ఎస్సైగా, సీఐగా బాధ్యతలు నిర్వహించి ప్రజల మన్ననాలు పొందారని గుర్తు చేశారు.డీఎస్పీని కలిసిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాదివెంకటేశ్వర్లు, ,మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్‌రెడ్డి, జె.నర్సింహారావు, నవతెలంగాణ ఏడీవీటీ ఇన్‌చార్జి మండల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి ఉన్నారు.

మార్చి 5న పల్స్‌పోలియో

నవతెలంగాణ-నూతనకల్

ఇప్పుడే పుట్టిన చిన్నారు నుండి ఐదేండ్లలోపు చిన్నారులకు మార్చి 05న ప్రభుత్వం అందించే పలుసు పోలియోచుక్కలను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, స్థానిక ఎంపీటీసీ-2 పన్నాల రమా మల్లారెడ్డి సూచించారు శనివారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పల్స్ పోలియో చుక్కలపై నిర్వహించిన అవగాహనా సదస్సులో వారు మాట్లాడారు.రెండు చుక్కలు చిన్నారుల నిండు జీవితానికి ఉపయోగపడతాయని సూచించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ ,మండల వైద్య అధికారిణి ఆశ్రితారెడ్డి, వైద్య సిబ్బంది,ఆశావర్కర్లు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ

నవతెలంగాణ-మద్దిరాల

మండలంలోని రెడ్డిగూడెంలో కంచర దాసు మెమోరియల్ ట్రస్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ప్రముఖ సామాజికవేత్త దుగ్యాల శేషగిరి రావు దాతల సహకారంతో వివిధ రకాల స్నాక్స్‌ను శనివారం పంపిణీ చేశారు. దీంతో వారిని పాఠశాల ప్రధానో పాధ్యాయులు అబ్బయ్య అభినందించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేది పరీక్షల సమయమని,విద్యార్థులు తీవ్ర ఒత్తిడిలో ఉంటారన్నారు.వారు మానసికంగా ధృఢంగా వుండాలంటే వారికి పౌష్టికాహారం కావాలని,దాతలు ముందుకొచ్చి స్నాక్స్ అందించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జక్కులసూరయ్య, బరపటి రేణుక,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



మోతె ఎస్సైని కలిసిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-మోతె

మండలానికి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన యాదవేందర్‌రెడ్డిని శనివారం సీపీఐ(ఎం) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా చూడాలన్నారు. రాజకీయ జోక్యం లేకుండా ప్రజలందరికి న్యాయంజరిగేలా చూడాలని కోరారు. ఎస్సైని కలిసిన వారిలో ఆ పార్టీ మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు గుంటగాని ఏసు, సోమ గాని మల్లయ్య, వ్యవసాయకార్మిక సంఘంమండల నాయకురాలు జంపాలస్వరాజ్యం, భవననిర్మాణకార్మిక సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు పాల్గొన్నారు.





విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-అర్వపల్లి

మండలపరిధిలోని కాసర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల శనివారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులు వారి వారి పాత్రలను చక్కటి వేషధారణలతో తయారు అయ్యి విచ్చేసి వారికి ఇచ్చినపాత్రలను చక్కగా నిర్వహించారు.విద్యాశాఖ మంత్రిగా బాసాని.పూజిత, ఎమ్మెల్యేగా చెరుకు.సైదులు, కలెక్టర్ గా మాచర్ల. అక్షయకుమార్,డీఈఓగా స్పందన, ఎంఈఓగా దుబ్బాక. అభినవ్, ప్రధానోపా ధ్యాయులుగా చెరుకు.రామ్‌చరణ్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం డి.ఎల్లయ్య, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఉమా, నుస్రతున్నీసాభేగం, శ్రీధర్‌రెడ్డి, వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల కరపత్రాలు విడుదల

నవతెలంగాణ-అర్వపల్లి

ఈనెల 20వ తేదీ నుండి ప్రారంభం కానున్న మండల కేంద్రంలోని శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం ఆలయంలో కరపత్రాలను డీసీసీ ఉపాధ్యక్షులు ధరూరి యోగానందాచార్యులు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మెన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోరపాక సత్యం, యూత్ కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రమేశ్, ఆలయ కార్యనిర్మాణ అధికారి వై.శ్రీనివాస్‌రెడ్డి, అర్వపల్లి రాంబాబు,పవన్ పాల్గొన్నారు.



సూర్యాపేట సబ్‌జైలును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా జడ్జి

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ జడ్జి,డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మెన్ జి.రాజగోపాల్ శనివారం జిల్లాకేంద్రంలోని సబ్‌జైలును ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన జైలులో ఉన్న మౌలికసదుపాయాలను పరిశీలించారు.అండర్ ట్రయిల్ ఖైదీలుగా ఉన్న వారితో వ్యక్తిగతంగా మాట్లాడారు. వారి వారి కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం అండర్ ట్రయల్ ఖైదీలను ఉద్దేశించి మాట్లాడుతూ నేరస్తులు నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలని సూచించారు. మంచి మార్గంలో జీవిస్తూ సమాజంలో ఆదర్శంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.వ్యక్తి నేరానికి పాల్పడేటప్పుడు తన తల్లిదండ్రులు,కుటుంబం,పిల్లలు వారి జీవిత భవితవ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నేరాలకు దూరంగా ఉండాలని అప్పుడే మంచి సమాజం ఏర్పడు తుందన్నారు.నేర జీవితాన్ని కలిగివుంటే సమాజంలో పలుచన అవుతారని ఆయన తెలిపారు.ప్రతి పౌరుడు నేర ప్రవృత్తి లేకుండా ఆదర్శవంతమైన జీవితాన్ని సాగించాలని కోరారు. ముఖ్యంగా యువత దూర్వ్యసనాలకు బానిసలై బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఉద్బోధించారు.గంజాయి, మారక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. యూవత కష్టించి ఉపాధి మార్గాన్ని ఎంచుకొని తద్వారా వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని సాకుతూ సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు.నేర రహిత సమాజ రూపకల్పనలో మనం భాగస్వాములు కావాలని చట్టాలకు లోబడి జీవిస్తూ బ్రతుకులు చక్కదిద్దుకోవాలని తెలిపారు. నేరానికి పాల్పడే ముందు తన కుటుంబ స్థితిగతులను మననం చేసుకోవాలన్నారు. సులభంగా డబ్బు సంపాదించి సుఖంగా బతకాలన్న ఆలోచనకు స్వస్తి చెప్పాలన్నారు.కష్టే - ఫలి అనే మార్గంతో మంచి జీవనం సాగించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ , సీనియర్ సివిల్ జడ్జి పి.శ్రీ వాణి, జిల్లా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వసంత సత్యనారాయణ పిళ్లై యాదవ్ , డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బొల్లెద్దు వెంకటరత్నం, జిల్లా లీగల్ సర్వీసు ఆథారిటీ మెంబర్ ఎడిడ్ల అశోక్, సూపరెంటెండెంట్ కె. పద్మజ,భాష్య నాయక్,జైల్ సూపరెంటెండెంట్ సుధాకర్‌రెడ్డి, కలీల్,న్యాయవాదులు గూడూరు శ్రీనివాస్,టీంగిలికార్ రమేష్, రాంబాబు, కోర్ట్ సిబ్బంది, జైల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీనాయక్‌తండాను సందర్శించిన జిల్లా వైద్యాధికారులు

- 'నవతెలంగాణ'వార్తాకథనానికి స్పందన

నవతెలంగాణ-చివ్వెంల

నవతెలంగాణ దినపత్రికలో శనివారం 'సమయానికి తెరుచుకోని పల్లె దవాఖాన' కథనం ప్రచురించడం జరిగింది. కథనానికి స్పందించిన డిప్యూటీ డీఎంహెచ్‌ఓ చంద్రశేఖర్, డీపీఓ కిరణ్ లక్ష్మీనాయక్‌తండాను సందర్శించారు. స్థానిక సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ఇకముందు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమయానికి దవాఖానను ఓపెన్ చేసి రోగులకు సరైన వైద్యం అందించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ లిఖిత్, సీహెచ్‌ఓ యాదగిరి, సూపర్వైజర్ శిరోమణి, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎండుతున్న పంటలు

- లబోదిబో మంటున్న రైతులు

నవతెలంగాణ-చిలుకూరు

యాసంగి వరి పంటల సేద్యం కోసం బావులబోర్ల కింద వరిసేద్యం చేయడంతో చేతికందే సమయంలో నిట్టనిలువునా పంటలు ఎండి పోవడంతో రైతులు లబో దిబో అని మొత్తుకుంటున్నారు.శనివారం మండలంలోని 17 గ్రామాలలో బోర్లబావుల కింద వరి సేద్యం చేసిన రైతులు తెలిపిన వివరాల ప్రకారం వానాకాలం యాసంగి సీజన్‌లో వర్షాభావ పరిస్థితుల వలన వర్షాలు సరిగా పడకపోవడంతో వరి సేద్యం చేయాలనే ఉద్దేశంతో బోర్లబావుల ద్వారా వరి సేద్యం చేయగా వానాకాలం వరి సేద్యం సజావుగా సాగింది.యాసంగిలో కూడా వరి సేద్యం సజావుగా సాగుతుందని ఉద్దేశంతో పంటలు వేశారు. ఒక్కసారిగా భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బావుల బోర్లలో నీరు రాకపోవడంతో చేతికి అందే సమయంలో పంటలు నెట్ట నిలువునా ఎండిపోవడంతో ఏమి తోచడం లేదు.ఇప్పటికే ప్రభుత్వాలు మారడంతో పాత, కొత్త రుణాలందక అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి తీరా నోటికి అందే సమయంలో వరి పొలాలు ఎండిపోవడంతో తెచ్చిన అప్పులు ఎలా తీరుతాయని మనోవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి సాగర్ నీటిని విడుదల చేసి ఎండిపోతున్న వరి పంటలను కాపాడాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



అనితర సాధ్యుడు..సంక్షేమ సారథి మాజీ సీఎం కేసీఆర్

నవతెలంగాణ-సూర్యాపేట

అనితర సాధ్యుడు.. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన గొప్ప నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మాజీ గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్ అన్నారు. కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్టా కిషోర్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక పొట్టి శ్రీరాములుసెంటర్‌లో 1000 మందికి అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టని అనేక సంక్షేమపథకాలను మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలకు అందజేసి దేశానికి దిక్సూచిగా తెలంగాణను తీర్చిదిద్దారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఆర్థికంగా, రాజకీయంగా చేయూతనిచ్చిన ఘనత కేసీఆర్ s దక్కుతుందన్నారు.14ఏండ్ల పోరాటం చేసి చావు అంచులకు వెళ్లి సాధించుకున్న తెలంగాణను గత పదేళ్ల కాలంలో బంగారు తెలంగాణగా తీర్చిదిద్దా డన్నారు. పుట్టా కిషోర్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీ యమన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆకుల లవకుశ, చింతల పాటి భరత్ మహజన్, బీఆర్ఎస్ పట్టణఅధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, జిల్లా నాయకులు బత్తుల రమేష్, సుంకరి రమేష్, వెంపటి సురేష్, సల్మా మస్తాన్, కరుణ శ్రీ,, గోనె అశోక్, శిరపంగి నాని తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటలో...

కోదాడరూరల్ :పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీఅధినేత, మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శనివారం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కులగణన సర్వే చేపట్టడం అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రత్యేక రాష్ట్ర తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలమవుతున్న తరుణంలో గత ప్రభుత్వం చేపట్టలేని బీసీ కుల గణన సర్వేను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుల గణన సర్వేను చేపట్టాలని శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం చాలా హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కులగణన వలన బడుగు బలహీన వర్గాలు రాజకీయంగా, విద్యా, ఉపాధి, సంక్షేమ కార్యక్రమాలలో న్యాయం వాటిల్లుతుందన్నారు. దామాషా ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియ తిరిగే అవకాశం ఉంటుందని, బీసీ జనాభాలో ఇంకా వెనుకబడిన బీసీ వర్గాల వారికి రాజకీయ ప్రాధాన్యత పెరుగు తుందన్నారు.కులగణన సర్వే చేపట్టాలని నిర్ణయించిన సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రివర్గానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్‌టౌన్: రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టేందుకు గాను అసెంబ్లీలో ఏకవాక్య తీర్మానం ఆమోదం పట్ల బీ. సీ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు,పట్టణంలోని టౌన్‌హాల్‌లో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ సంఘం పట్టణ నాయకులు పుప్పాల రవికుమార్, కీర్తిరాజశేఖర్, కాసర్ల ఉపేందర్, మురళి తదితరులు పాల్గొన్నారు.



కోదాడలో..

ఎమ్మెల్యే మందుల సామేలుకు పాలాభిషేకం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల ప్రజల చిరకాల వాంఛ అయినా ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో శాసనసభ్యులు మందుల సామేలు చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిసోజు నరేష్ మాట్లాడుతూ ఎన్నికైన 70 రోజుల్లోనే ముఖ్యమంత్రి తోటి కొట్లాడి కళాశాల మంజూరు చేయడం చాలా. అభినంద నీయమన్నారు.ఈ కార్యక్రమంలోమార్కెట్ మాజీ చైర్మెన్ మూలఅశోక్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లానాయకులు సంకేపల్లి కొండల్‌రెడ్డి, గంట అమరేందర్‌రెడ్డి, మూల రవీందర్‌రెడ్డి, మండలవర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్,మాజీ వైస్‌ఎంపీపీ సుంకరి జనార్దన్, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు గుగులోతురాజు,ఎస్టీ సెల్ మండల ప్రెసిడెంట్ ప్రేమ్‌ప్రసాద్, మండల నాయకులు కందుకూరు లక్ష్మయ్య, బర్ల సోమనర్సయ్య,రాములు నాయక్, తిరుమనియాదగిరి,సర్పంచ్ రామోజీనాయక్, కౌన్సిలర్ బత్తులశ్రీను, గిలకత్తులప్రియులత రాముగౌడ్,గ్రామ అధ్యక్షులు గజ్జి లింగన్న,నాయిని కృష్ణ, దాచేపల్లి శ్రీను,భానోత్ భాస్కర్, గుగులోతు సుధాకర్, కోపరేటివ్ డైరెక్టర్ కృష్ణానాయక్, పట్టణ నాయకులు కందుకూరు రమేష్,పానుగంటి గణేష్,గడ్డి దిలీప్,హిరునాయక్, మాసంపల్లి మోహన్,రామునాయక్,మోహన్‌నాయక్, ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షులు కుమార్ నాయక్ పలువురు పాల్గొన్నారు.





గ్రీన్‌వుడ్ పాఠశాలలో ఘనంగా యాన్యువల్ అవార్డ్స్ సెరిమోని

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోనే గ్రీన్‌వుడ్ పాఠశాలలో శనివారం యాన్యువల్ అవార్డ్స్ సెరిమోని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యంగెస్ట్ పీహెచ్డీ హోల్డర్,ఇంటర్నేషనల్ టేబుల్ టెన్నిస్ ప్లేయర్ డాక్టర్ నైనాజైస్వాల్, మిస్టర్ సందీప్‌బాగా హాజరై మాట్లాడారు.తల్లిదండ్రులు గురువులు జీవితంలో ఎప్పుడు మన మంచిని, మన్నఉన్నతినే కోరుతారన్నారు.జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని,ఆలక్ష్యసాధన కోసం ఎల్లప్పుడూ విద్యార్థులు శ్రమించాలన్నారు. విద్యార్థులు జీవితంలో తమ కలలను నెరవేర్చుకోవాలని, ఆశయాల వైపుగా ఆలోచనలు ఉండాలని చెప్పారు.సెల్‌ఫోన్ వినియోగం- పిల్లలపై ప్రభావం, దాని పరిణామాల గురించి చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ తుమ్మ సరితమర్రెడ్డి ,కరస్పాండెంట్ కృష్ణారావు,ప్రిన్సిపాల్ రాజారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మోడల్‌స్కూల్‌లో వీడ్కోలు సమావేశపు వేడుకలు

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని అనంతారంలోని మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో శనివారం వీడ్కోలు సమావేశపు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఈఓ ఇట్టమల్ల శాంతయ్య మాట్లాడారు.విద్యార్థులు విద్యార్థి దశలోనే ఉన్నతలక్ష్యాలను ఎంపిక చేసుకుని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలన్నారు.పోటీ ప్రపంచంలో విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే చదివిన చదువుకు సార్ధకత ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ వేముల బాలరాజు మాట్లాడుతూ సమాజంలో మంచి హోదా గుర్తింపు రావాలంటే చదువే శరణ్యమని చదువే జీవితానికి మంచి విలువ అని అన్నారు. తిరుమలగిరి మండలం లో కళాశాల 2013 లో స్థాపించిన నాటి నుండి నేటి వరకు అత్యుత్తమ ఫలితాలతో ఒక తిరుగులేని శక్తిగా పేరొందుతున్నారు.ఇంటర్ మొదటి,ద్వితీయ సంవత్సరం, తొమ్మిది, పదవ తరగతుల విద్యార్థిని విద్యార్థులు కళాశాలలో తమ అనుభవాలను గుర్తు చేసుకున్నారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువుర్ని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జానయ్య, స్వామి, సోమ సుందర్, సంజీవ, రజిని, తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాభిశిలకు జలాభిషేకం

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో బొడ్రాయి పండుగ (నాభిశిల) తృతీయ వార్షికోత్సవ వేడుకలు శనివారం ప్రారంభమైనట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా జలబిందెలతో కార్యక్రమం ప్రారంభం కాగా ఆడపడుచులందరూ కోలాటాలు వేయుచూ, ఉయ్యాలలు ఊగుతూ జల బిందెలలో నీటిని తీసుకుని వెళ్లి స్వామివారలకు జలాభిషేకాలు నిర్వహించారు.నేడు అమ్మవార్లకు బోనాలు సమర్పించుట,బలిహరణ చేయుట వంటి కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

నేడు ఎమ్మెల్యేల రాక

- కాంగ్రెస్ జిల్లా నాయకులు కొంపల్లి మల్లారెడ్డి

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో బొడ్రాయి పండుగ తృతీయ వార్షిక వేడుకల కార్యక్రమానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరవుతున్నట్లు ఆ పార్టీ జిల్లానాయకులు కొంపెల్లి మల్లారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



విద్యుత్ శాఖకు సహకరించాలి

నవతెలంగాణ-చిలుకూరు

వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని విద్యుత్ ఏఈ సైదయ్య అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1: 00 వరకు అత్య వసరాల పరిస్థితి వలన సబ్‌స్టేషన్‌లో రిపేరు ఉన్నందున వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
ఆదివారం | ఫిబ్రవరి 18, 2024 | www.navatelangana.com

ఎల్‌ఓసీ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరిరూరల్



సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీ ద్వారా మంజూరైన 2.50 లక్షలు చందుపట్ల గ్రామానికి చెందిన కంకల శంకరయ్య కూతురు ఆరేపల్లి రేవతి కూతురు ఆరేపల్లి హన్సిక బాలకృష్ణ కుటుంబానికి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎస్ చైర్మన్ మందడి లక్ష్మి నరసింహ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వల్లందాస్ నారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బింగి బిక్షపతి, చందుపట్ల గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల వెంకటేష్, చిన్నం వెంకటేష్ , సిరికొండ వెంకటేష్, పులి రాజు,వేముల నరేష్, మాటూరి నాగరాజులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు అప్రాజస్వామికం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అక్రమ అరెస్టులు అ ప్రజాస్వామికమని ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇకిరి సహదేవ్ , ఐ ఎఫ్ టు యు జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు అన్నారు. అరెస్టులు ఖండిస్తూ సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఆ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 14 న బయ్యారం ప్రాంతంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ (కుర్సం వజ్జయ్య),వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గోపన్న (దనసరి సమ్మయ్య) లతో పాటు మరో ఇద్దరిని పోలీసులు కస్టడి లోకి తీసుకోన్నట్లుగా తెలుస్తుందన్నారు.వారి ప్రాణాలకు ఎలాంటి హాని తలపెట్టకుండా, వెంటనే వారందర్నీ కోర్టు కు హాజరు పర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలి సంఘం జిల్లా కార్యదర్శి కళ్లెపు అడవయ్య, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మామిడాల ప్రవీణ్ , రైతు కూలి సంఘం నాయకులు మామిడాల బాల మల్లేష్, కైసా రామదాసు, బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాలను మధ్యలో వదిలేయొద్దు

- కలెక్టర్ హనుమంతు కె.జెండగే

నవతెలంగాణ-భువనగిరి

లక్ష్యాలను మధ్యలో వదిలి వేయకుండా గమ్యం చేరుకోవాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే విద్యార్థులకు సూచించారు. శనివారం మోత్కూర్ వై జె గార్డెన్స్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో వసతి గృహ విద్యార్థులకు నిర్వహించిన ప్రేరణ, అవగాహన తరగతుల కార్యక్రమానికి ఆయన ఆయన హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..నిర్ణయించుకున్న పనులను, లక్ష్యాలను మధ్యలో వదిలి వేయవద్దన్నారు. చిన్న చిన్న సమస్యలను అతిగా ఊహించుకోవద్దన్నారు. పైకి రావాలంటే మీలోని నెగెటివ్ ఆలోచనలు పక్కకు పెట్టి పాజిటివ్ ఎనర్జీ బయటపెట్టాలన్నారు. అప్పుడే సక్సెస్ అవుతారని, చదువు మీదనే శ్రద్ధ ఉండాలని తెలిపారు. రివిజన్ పై దృష్టి పెట్టాలని, హార్డ్ వర్క్ కోసం ప్రయత్నించాలని అన్నారు. డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ....స్పీడ్ పెరుగుతున్న ఈ కాలంలో మనిషికి అసహనం పెరుగుతున్నదని దీనిని గమనించాలని అన్నారు, ఇంటర్‌నెట్‌లో మంచి చెడు రెండు ఉంటాయని, అన్నీ నిజం కావని, కాలాన్ని మంచిగా వినియోగించుకోవాలని సూచించారు. పది మందితో మాట్లాడాలని, విషయ పరిజ్ఞానం పెంచుకొంటే జీవితంలో పనికొస్తుందని, మనకు తెలియని చాలా విషయాలు ఆటలు నేర్పిస్తాయని, తద్వారా మంచి ఫిట్నెస్, ఎనర్జీ, ఏకాగ్రత,



డిసిప్లిన్ వస్తుందని, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయన్నారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి మాట్లాడుతూ... వైఫల్యాలను సరిచేసుకొని జీవితంలో ముందుకెళ్లాలని, టీచర్లు చెప్పిన దానిని జాగ్రత్తగా వినిచదవాలని సూచించారు. ఇంపాక్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు గంప నాగేశ్వరరావు విద్యార్థులు లక్ష్యసాధనలో సాధించవలసిన విషయాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కే.నారాయణరెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, వసతి గృహాల వార్డెన్లు పాల్గొన్నారు

బస్వాపురం ప్రాజెక్టు నుండి నీళ్లు వదిలి ముత్తిరెడ్డిగూడెం చెరువు నింపాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరిరూరల్



బస్వాపురం ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసి ముత్తిరెడ్డిగూడెం చెరువును రైతాంగానికి సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం భువనగిరి మండల పరిధిలో ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన వర్షాలు లేక బోరుబావులు వెండిపోతున్న పరిస్థితులు ఉన్నదని అన్నారు. అనేకమంది బోరు బావుల ఆధారంగా దాదాపు 7,8 వందల ఎకరాల భూమిలో వరి, గడ్డి,సోప్ప సాగు చేసినారని తీరాన నాటు బెట్టి నెల రెండు నెలలు గడవకముందే బోరు బావుల్లో నీళ్ల తాగి బోర్లు పోస్తున్న పరిస్థితి లేదని దీనితో రైతులు ఆవేదన చెందుతున్నారని గత నాలుగైదు సంవత్సరాల నుండి బస్వాపురం ప్రాజెక్టు నుండి ముత్తిరెడ్డిగూడెం చెరువులోకి నీళ్ల రావడం వల్ల రైతాంగానికి సాగునీరు లభించిందని గత ఐదారు నెలల నుండి నీళ్ల రాకపోవడంతో ముత్తిరెడ్డిగూడెం చెరువులో రోజురోజుకు నీళ్ల తగ్గి బోరు బావులు ఎండుతున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వము జిల్లా యంత్రాంగం బస్వాపురం ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసి ముత్తిరెడ్డిగూడెం చెరువు నింపి సాగు తాగునీరు అందించి రైతులను ప్రజలను ఆదుకోవాలని నర్సింహ్మా కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్, శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణలు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్ అధిక కేసుల పరిష్కారానికి కృషి చేయండి

నవతెలంగాణ-భువనగిరి

మార్చి 9వ తేదీన నిర్వహించు జాతీయ లోక్‌అదాలత్‌లో అధిక కేసులు పరిష్కారానికై చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచనలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ జయరాజు చేశారు శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కే మారుతూ దేవి అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె దశరథరామయ్య తో కలిసి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా కేసుల పరిష్కారణ నిమిత్తం క్రిమినల్, సివిల్ కేసులు మొత్తంగా 3066, ట్రాఫిక్ చలాన ఇతర కేసులు 1815 , టెలిఫోన్ బకాయిల ప్రీ లిటిగేషన్ కేసులు 185లను గుర్తించినట్లు తెలిపారు. వీటి పరిష్కారానికై జిల్లాలోని న్యాయమూర్తులకు ముందుగా ప్రీ సిట్టింగ్స్ ద్వారా అధిక కేసుల పరిష్కారానికై తీసుకొను చర్యలపై మరియు పోలీసువారికి తగు సూచనలు చేసినట్లు తెలిపారు. కేసుల పరిష్కారానికి జిల్లా వ్యాప్తంగా న్యాయవాదులు, పోలీసుల కృషి కూడా ఎంతో ఉందన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు, ప్రజలు సద్వినియోగం చేసుకునేటట్లు ప్రజల మధ్యకు తీసుకుపోవటానికి పాత్రికేయుల పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. న్యాయ సేవ సంస్థ నిర్వహిస్తున్న సేవలు జిల్లా ప్రజలలోకి తెసుకెళ్లటములో పాత్రికేయులు ఎంతో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా పరిష్కరింపబడిన సివిల్ కేసులలో వారి దావాలలో చెల్లించిన కోర్టు రుసుము తిరిగి చెల్లించబడుతుందన్నారు. చిన్న తగాదాలతో శతృత్వం పెంచుకొని తమ జీవితాలను చిన్నా బిన్నం చేసుకోకూడదని, ఆర్థిక ఇబ్బందులకు గురి కాకూడదని కోరారు. ఈ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని తమ కేసులు పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె. మారుతి దేవి, కార్యదర్శి మరియు అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ కె. దశరథ రామయ్య పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

- టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి పి.వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



నేడు టీఎస్‌యూటీఎఫ్ ఆత్మకూర్(ఎం) మండలకేంద్రంలో నిర్వహించనున్న టీఎస్‌యూటీఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి పి.వెంకట్‌రెడ్డి కోరారు. శనివారం సాయంత్రం మండలకేంద్రంలో ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలు, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్న ఏకైక సంఘం టీఎస్‌యుటీఎఫ్ అన్నారు. కోర్టు కేసులను పరిష్కరించి, ఉపాధ్యాయు ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని, పెండింగ్ డీఏలను మంజూరుచేయాలని డిమాండ్‌చేశారు. జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జంగయ్య, చావ రవి పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం మండల అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు విజయ్ ప్రతాప్, అనిత, ప్రధానకార్యదర్శి ఘాసీరామ్, ట్రెజరర్ సునంద, త్రివేణి ప్రసాద్, లూర్దురెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీరాములు, మోహన్‌రావు, వెంకటేశ్వర్లు, లెనిన్, షరీఫ్, వనితాజ్యోతి, మేరీ, యాదమ్మ పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు


భువనగిరి...

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా శుక్రవారం బాబు జగ్జీవన్ రావ్ చౌరస్తా (రైతు బజార్ ఎదురుగా) వద్ద మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తల మధ్య కేక్ కట్ చేశారు .అనంతరం ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జడల అమరేందర్ గౌడ్, కొలుపుల అమరేందర్, ఎన్నబోయిన ఆంజనేయులు, రాజేందర్ రెడ్డి, పట్టణ మండల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు, పట్టణ మండల ప్రధాన కార్యదర్శులు రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నీల ఓం ప్రకాష్, వైస్ ఎంపీపీ సంజీవరెడ్డి, కంచి మల్లయ్య, కౌన్సిలర్ గోమారి సుధాకర్ రెడ్డి, పెంట నరసింహ, నువ్వుల సత్యనారాయణ, అబ్బగాని వెంకటేష్, సురపల్లి రమేష్, మందాడి జితేందర్ రెడ్డి, చెన్న మహేష్, తాడూరు బిక్షపతి, తాడెం రాజశేఖర్, ఇక్బాల్ చౌదరి, కాజం, బబులు, రహీం, మిరియాల శ్రీనివాస్, కొత్త అంజనేయులు, శాగంటి నరసింహ, గాదె శ్రీనివాస్, సుభాష్, ప్రవీణ్, పెంట నితీష్, నాగారం సూరజ్, పండు, సైదులు పాల్గొన్నారు.


చౌటుప్పల్...

ఆలేరుటౌన్ : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 70వ జన్మదినం ఆలేరు పట్టణంలో కేసీఆర్ కాలనీ, టుబిహెచ్‌కెలో ఆ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ అధ్యక్షుడు ,రాష్ట్ర టెస్కాబ్ ఉపాధ్యక్షుడు గొంగిడి మహేందర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య , పోరెడ్డి శ్రీనివాస్, అడేపు బాలస్వామి, మొరిగాడి వెంకటేష్ ఆర్పిఎ నెంబర్ పంతం కృష్ణ, కౌన్సిలర్ బేతి రాములు ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుండే సంపత్, పాషి కంటి శ్రీనివాస్, పత్తి వెంకటేష్, కర్రె అశోక్, బీజాని బాలరాజు , బీజాని మధు, దయ్యాల సంపత్ ,వార్డు అధ్యక్షులు, కెసిఆర్ కాలనీ అధ్యక్షులు గట్టు రాజు ,మహిళా అధ్యక్షురాలు సీస మహేశ్వరి ,నీలపల్లి కవిత, ఆలేటి అరుణ, పాము సువర్ణ ,విలాసాగర్ రేణుక, జింకల భరత్, మహమూద్, వినయ్, టింకు, నాగిళ్ళ రాజు, కే చంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70 వ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద ఆ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరెడ్డి ,ఎంపీపీ గోపగాని బలమని యాదగిరి గౌడ్, సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్ , పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల ఉపేందర్, ఆత్మ డివిజన్ చైర్మన్ మేక వెంకటేశ్వర్ రెడ్డి,సట్టు తిరుమలేష్, ఎడ్ల బాలలక్ష్మి,యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్, ధర్మేందర్ సింగ్, జస్వంత్, వీరేశం, కటకం స్వామి, ఉప్పలయ్య, రాజు, కూతురు లింగం తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదిన సందర్భంగామండలంలోని శనివారం బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు.అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల కాల వ్యవధిలో కేసీఆర్ అమలుపరిచిన అనేక సంక్షేమ పథకాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల విద్యార్థి సంఘం అధ్యక్షులు బాల్ సింగ్ నాయక్ , సోలిపేట గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుతల రమేష్ గౌడ్, కంచల తండా టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాజ్ కుమార్ నాయక్, టిఆర్ఎస్ పార్టీ యూత్ మండల జనరల్ సెక్రెటరీ జైపాల్ నాయక్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 70వ జన్మదిన వేడుకలను శనివారం మున్సిపల్ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు గిరికటి నిరంజన్‌గౌడ్, సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ ఎమ్‌డి.బాబాషరీఫ్, ఢిల్లీ మాధవరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్‌గౌడ్, చిన్నం బాలరాజు, బొడిగె బాలకృష్ణగౌడ్, తాడూరి పరమేశ్, యాట యోగానందం, ఎంఎస్.గౌడ్, మెట్టు మహేశ్వర్‌రెడ్డి, అల్మాసిపేట కృష్ణ, కానుగు శేఖర్, సుర్వి మల్లేశ్‌గౌడ్, దొడ్డి మల్లేశ్, శ్రీశైలం పాల్గొన్నారు.

అడ్డగూడూరు:యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70 వ పుట్టినరోజు సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి ,మిఠాయిలు పంచిన బిఆర్ఎస్ నాయకులు, ఈ కార్యక్రమంలో పూలపల్లి జనార్దన్ రెడ్డి, చిప్పలపల్లి మహేందర్, పొన్నాల వెంకటేశ్వర్లు, నాగులపల్లి దేవగిరి, మాదాను ఆంథోని, బాలెంల బాబు మహాజన్, పయ్యావుల రమేష్, గూడెపు పరమేష్, పయ్యావుల రమేష్, గూడెపు నరేష్,బాలెంల అరవింద్, పూజారి సైదులు, రామకృష్ణ, మల్లయ్య, గణేష్,రాజు,అంజయ్య, నవీన్, నరేందర్, అబ్బులు, శంకర్ పాల్గొన్నారు.

రామన్నపేట : తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 70వ జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ సెంటర్ లో కేక్ కట్ చేసి అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, ఎంపీపీ కన్నబోయిన జ్యోతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, ఎంపీటీసీ గొరిగే నరసింహ, నాయకులు బందెల రాములు, సాల్వేరు అశోక్, కూనూరు ముత్తయ్య, ముక్కాముల సత్తయ్య, జాడ సంతోష్, బొక్క మాధవరెడ్డి, మిర్యాల మల్లేశం, బత్తుల వెంకన్న, పున్న వెంకటేశం, ఎస్.కె చాంద్, ఎండి ఇనాయత్ బెగ్, సల్ల సత్య ప్రకాష్, ముక్కాముల నరేందర్, నోముల శంకర్, ఆవుల శ్రీధర్, గర్దాస్ విక్రమ్, బండ శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, గంగుల రాఘవరెడ్డి, గోదాస్ ప్రవీణ్, అమరేందర్ రెడ్డి, బాసాని రాజు, కల్లూరి నరేష్, నక్క నరేందర్, జడల శాంతి, గంజి బాలమణి, చిప్పలపల్లి రవి, అనంత చారి, కోటమ్మ, రవీందర్, చింటూ నరేష్, లింగస్వామి, నరసింహ, శీను తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట:మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71 వ జన్మదిన వేడుకలను గుట్ట పట్టణంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.అంతకుముందు యాదాద్రి దేవాలయంలో కేసీఆర్ పేరుపై ప్రత్యేక పూజలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రే వెంకటయ్య ,జెడ్పిటిసి అనురాధ ,నాయకులు పి ఎస్ ఎస్ చైర్మన్ ఇమ్మడి రామ్ రెడ్డి నాయకులు మిట్ట వెంకటయ్య ,పాపట్ల నరహరి ,బీరయ్య ,ఆవుల సాయి అంకం నరసింహ ముఖ్యర్ల సతీష్ యాదవ్ తదితరు పాల్గొన్నారు.

అమ్మానాన్నా అనాథల పుణ్యక్షేత్రానికి లక్ష విరాళం

నవతెలంగాణ-చౌటుప్పల్

మంచిర్యాల జిల్లా రెడ్డి కాలనీకి చెందిన కుర్ర రమాదేవి-జయదేవ్‌బాబు దంపతుల ఆధ్వర్యంలో శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని అమ్మానాన్నా అనాథల పుణ్యక్షేత్రంలో నూతనంగా నిర్మిస్తున్న మందిరం కోసం లక్ష రూపాయల విరాళంతోపాటు అనాథలకు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుమారుడు, కోడలు కుర్ర రఘురామ్, హిమబిందు, మనువళ్లు రియాన్, నివాన్ పాల్గొన్నారు.

విద్యాసంస్థల అభివృద్ధికి దివీస్ కృషి అభినందనీయం

- వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య

నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యాసంస్థల అభివృద్ధికి దివీస్ కృషి ఎంతో అభినందనీయమని మండల పరిషత్తు ఉపాధ్యక్షులు ఉప్పు భద్రయ్య అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఏడు లక్షల 32వేల రూపాయల విలువైన కంప్యూటర్ ల్యాబ్, సిమెంట్ బెంచీలను ఆయన ప్రారంభించారు. అనంతరం భద్రయ్య మాట్లాడుతూ దివీస్ వారు అందించిన కంప్యూటర్ ల్యాబ్‌ను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత చదువుల్లో రాణించాలన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్.బాలకృష్ణ మాట్లాడుతూ దివీస్ వారు అందిస్తున్న సహకారం మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్‌ఛైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, దివీస్ సీఎస్ఆర్ ఇన్‌ఛార్జీ వల్లూరి వెంకటరాజు, జి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత చదువులు చదివి గొప్ప స్థాయికి ఎదగాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదివి గొప్పస్థాయికి ఎదగాలని శ్రీ గాయత్రి విద్యాసంస్థల ఛైర్మన్ బండారు మయూర్‌రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి సుభాశ్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణకేంద్రంలోని శ్రీ గాయత్రి హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఫేర్‌వెల్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలు చేశారు. అనంతరం సుభాశ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, సంస్కారంతో ముందుకు వెళ్లాలని సూచించారు. పదో తరగతిలో 10/10 ఎస్‌జీపీఏ సాధించాలని విద్యార్థులకు తెలిపారు. పై చదువులకు వెళ్లి బాగా చదివి తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జీ త్రిశాలాదేవి, ప్రధానోపాధ్యాయులు చెన్నగాని అంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉపాధి పనులు ప్రారంభించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌను

గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ప్రారంభించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ తెలిపారు. ఆలేరు మండల కమిటీ సిపిఐ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనం రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని, జాబు కార్డు లేని వాళ్లకు జాబు కాట్లు ఇవ్వాలని, 60 సంవత్సరాలు దాటిన వారికి 4 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, అర్హులైన పేదలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన లోన్స్ వర్తింపజేయాలని కోరారు. ఈ సమావేశంలో రాజు, ఐలయ్య, జానమ్మ నాగమణి, అండాలు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతాళలేక మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-అడ్డగూడూర్

మండల కేంద్రంలో శనివారం ధర్మారం గ్రామానికి చెందిన కప్పల నర్సమ్మ భర్త యాదయ్య వయస్సు 40 సంవత్సరాలు,కులం బిసి గౌడ్, పిల్లలు ఇద్దరు కూమార్తెలు ఒక కుమారుడు, ప్రస్తుతం హైదరాబాద్లో గత రెండు సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు.నేడు హైదరాబాద్ నుండి వచ్చి రాగానే అడ్డగూడూర్ మండల కేంద్రం శివారులో చెరువుకు వెళ్ళే దారిలో రోడ్డు ప్రక్కన చనిపోయి ఉన్న మృతదేహాన్ని అటుగా వెళ్తున్న బాటసారులు స్థానిక పోలీస్ స్టేషన్ వారికి తెలియజేయడంతో వెంటనే అప్రమత్తం అయిన అడ్డగూడూర్ యస్ఐ నాగరాజు సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యుల గ్రామస్థుల సహకారంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కబడ్డీ క్రీడా పోటీలో గద్వాలపై యాదాద్రి గెలుపు

నవతెలంగాణ-ఆలేరుటౌను



33వ సబ్ జూనియర్ కబడ్డీ బాల బాలికల కబాడీ క్రీడా పోటీలలో గద్వాల జిల్లా జట్టుపై యాదాద్రి బాలికల జట్టు 24 పాయింట్ల ఆదిత్యతో శనివారంవిజయం సాధించింది. రాష్ట్ర క్రీడలు సూర్యాపేట జిల్లా చింతలపాలెంలో జరుగుతున్నాయి. క్రీడాకారులలో సహాయ కార్యదర్శి చంద్రకుమార్ , కోచ్ మేనేజర్స్ అర్చన సురేందర్, నరేష్ ,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లనకొండలో స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండలం గొలనుకొండ జడ్పిహెచ్ఎస్ ఉన్నంత పాఠశాల లో శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం నిర్వహిం చారు.ఈ కార్యక్ర మానికి పాఠశాల ప్రధానో పాధ్యాయులు పచ్చిపాల మల్లయ్య అధ్యక్షత వహిం చారు. యాక్టింగ్ ప్రధానోపా ధ్యాయు లుగా హర్షవర్ధన్. ఎమ్మెల్యేగా లగ్గాని మణికంఠ. వ్యాయామ ఉపాధ్యాయులుగా గండి కిషోర్. అటెండర్ గా సందీప్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మోటకొండూరు మండల అభివృద్ధికి కృషి చేస్తా

- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



మోటకోండూర్ సమగ్ర అబివృద్ధికి పత్యేక కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం మోటకోండూర్ మండల కేంద్రం లో కాంగ్రెస్ ఆధ్వర్యం లో ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు .సుమారు 50వేల మెజార్టీ తో గెలుపొందిన సందర్భంగా ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు.ముందుగా సికిందర్ నగర్ గ్రామం వైపు నుండి ఆలేరు వైపు ఉన్న ఫంక్షన్ హల్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో డప్పులు,డోళ్లు,కోలాటం,బోనలతో ఘనంగా స్వాగతం పలికారు. అంబెద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్యే విప్ బీర్ల ఐలయ్య కు భారీ క్రేన్ సహాయంతో గజమాల వేసి ఘనంగా సన్మానించారు.అనంతరం ఫంక్షన్ హాల్ లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.గత తొమ్మిది సంవత్సరాలు గా తల్లి సోనియా గాంధీ తెలంగాణ ఇస్తే మోటకొండూరు మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు ఇంకా అద్దె భవనంలోనే కొనసాగుతున్నాయని అన్నారు.మండల కేంద్రంలో కూరగాయల వ్యాపారస్తులకు మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్ సముదాయాన్ని నిర్మాణం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గీత కార్మికుడి కుటుంబాన్ని ఆదుకున్న టాడి కార్పొరేషన్

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా,మోత్కూరు మండలం రాజన్న గూడెం గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు సూదగాని లక్ష్మయ్య గౌడ్ వృత్తిరీత్యా తాడిచెట్టు ఎక్కుతూ ప్రమాద వశాత్తు మోకుజారి క్రిందపడి మృతి చెందాడు. కి దహన ఖర్చుల నిమిత్తం సహాయంగా రూ.25వేలు చెక్కులను టాడి కార్పొరేషన్ నుండి మంజూరు కాగా, బిసి వెల్ఫేర్ జిల్లా అధికారి యాదయ్య , కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు. యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని జయ రాములు , బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోల్కాపురి శ్రీకాంత్ గౌడ్ చెక్కును వారి యింటికి స్వయంగా వెళ్లి వారి భార్య సుదగాని యాదమ్మ కి అందజేసినారు.వెంటనే స్పందించి ఆర్థిక సహకారం అందిస్తున్న బీసీ కార్పొరేషన్ చైర్మన్, ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లుకి, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్ కి,వారి కుటుంబ సభ్యులు, కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ నుండి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు పరకాల అంజయ్య .టిసిఎస్ అధ్యక్షులు బేసు సత్యం.సుధగాని వెంకటేష్ పాల్గొన్నారు.

చిన్న మేడారం జాతర నిర్వహణపై విచారణ

- టెండర్లు అన్నీ రద్దు చేయాలని అడిషనల్ కలెక్టర్ కు నివేదిక

నవతెలంగాణ-రాజాపేట



రాజపేట మండలం చిన్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణపై శనివారం అధికారులు విచారణ జరిపారు. పత్రికలలో వచ్చిన వార్తలకు అడిషనల్ కలెక్టర్ స్పందించి పూర్తిస్థాయి విచారణ జరిపి నివేదికను వెంటనే సమర్పించాలని రాజపేట మండల ఎం పి ఓ దినకర్ కు ఆదేశాలు జారీ చేయడంతో, జాతర గద్దెల వద్ద కమిటీ సభ్యులతో విచారణ జరిపారు. పూర్తిస్థాయిలో వివరాలు సేకరించారు. దాదాపు అన్ని విభాగాలలో టెండర్లు వేయడంతోపాటు, మద్యం విక్రయ0, అమ్మవార్ల దర్శనం కోసం భక్తులు టికెట్టు కొనాలని నిబంధన కూడా విచారణలో తేలింది. జాతరలో కనీస వసతులు లేకపోవడం, కేవలం లాభాలు ధనార్జన కోసమే 11 కుటుంబాల ట్రస్టు సభ్యులు జాతరను కొనసాగించడం చేస్తున్నట్లు విచారణలో తెలుసుకోవడంతో సదురు ఎంపీవో కూడా అసహనం వ్యక్తం చేశారు. చిన్న మేడారం జాతరను దేవాదాయ శాఖ పరిధిలో కలపాలని నిర్వాహకులు ఎంపీ ఓ కు తెలిపారు. పూర్తిస్థాయి టెండర్లు రద్దు చేయాలనీ, కనీస వసతులు కూడా జాతరలో లేవని అడిషనల్ కలెక్టర్ కు పంపే నివేదికలో పేర్కొననున్నట్లు ఎంపీవో చెప్పారు. సామాన్య పేద భక్తులకు ఆర్థిక భారం మోపకుండా జాతర ఉండాలంటూ భక్తులు తెలిపారు.

నేడు పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు

నవతెలంగాణ-బీబీనగర్

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నేడు 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహిస్తున్నట్లు మండల ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు లోకదాస్ పవన్ తెలిపారు. మండల కేంద్రంలోని లిటిల్ బర్డ్స్ ఉన్నత పాఠశాల ఆవరణలో పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున పదవ తరగతి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చెసుకోవాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులలో భయాందోళనలు తొలగించి ప్రతిభ వెలికితీయడం కొరకే ప్రతి యేడూ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పాల్గొని ఈ టాలెంట్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఇద్దరిపై ఫోర్జరీ కేసు నమోదు



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

నారాయణపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతకం, స్టాంప్ ఫోర్జరీ, ఇంటి పన్ను బిల్స్ దొంగతనం చేసినందుకు మాజీ ఉప సర్పంచ్ సంజీవ, గ్రామస్థుడు ఏపూరి శివయ్య లను శనివారం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై రాఘవేంద్ర తెలిపారు. మండల కేంద్రానికి చెందిన 14వ వార్డులోని ఇంటి నెం.13-33 గల స్థలాన్ని తప్పుడు పద్ధతుల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ప్రయత్నించిన ఏపూరి శివయ్యను దొంగ బిళ్ళలు, పోర్చారి సంతకాలు చేసినందుకు ఉప సర్పంచ్ సంజీవ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని పేరేపల్లి గ్రామంలో శనివారం హెల్ప్ ఏజ్ ఇండియా సారథ్యంలో మైండ్ ట్రీ ఫౌండేషన్ వారి సహకారంతో వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వృద్ధులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు మరియు రక్త పరీక్షలు చేసి వారికి కావాల్సిన మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన అంతటి ఈశ్వర్ గౌడ్, గ్రామ పంచాయతీ సెక్రటరీ తో పాటు హెల్ప్ ఏజ్ ఇండియా చౌటుప్పల్ మండల సోషల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వేణు,డాక్టర్ శ్రీనివాస్, నాగరాజు,రాజు,వెంకటేశం,పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఉపాధి హామీ పనులలో కూలీల శాతం పెరిగేలా, అర్హులైన ప్రతి ఒక్కరికి పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అధికారులకు సూచించారు. శనివారం నాడు ఆయన ఆత్మకూరు ఎం. మండలం కపిరాయిపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. వంద రోజులు పని కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని, గ్రామ అవసరాలను బట్టి పనులను గుర్తించాలని, అధిక శాతం కూలీలను భాగస్వామ్యం చేయాలని ఆయన సూచించారు. గ్రామంలో టాక్స్ కలెక్షన్ గురించి పంచాయతీ సెక్రెటరీని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే నర్సరీలో జెర్మినేషన్ కానీ చోట కొత్త విత్తనాలు నాటాలని, మొక్కల సంరక్షణ పనులు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కపిరాజుపల్లి గ్రామ పంచాయతీ సెక్రెటరీ సహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్మద ఉన్నారు.



వివాహ వేడుకలో గుత్తా సుఖేందర్ రెడ్డి

నవ తెలంగాణ-కొండమల్లేపల్లి

పట్టణానికి చెందిన మాజీ రైతు బంధు అధ్యక్షులు కేసానీ లింగారెడ్డి, అరుణల కుమారుడు సుధీర్ రెడ్డి, జ్ఞానేశ్వరి వివాహ రిసెప్షన్ వేడుకలు స్థానిక కేఎంఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు ఈ వేడుకలకు శాసనసభ మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పసునూరి సరస్వతమ్మ కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, ఆర్ దసురు నాయక్ , టీవీ యాస్ రెడ్డి, కంబాలపల్లి సర్వయ్య, అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్, మాడుగుల యాదగిరి, వసుకుల కాశయ్య, సైదిరెడ్డి , జైపాల్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు ,ఉపసర్పంచ్లు, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడానికి క్రీడలు దోహదం

- ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-గుండాల

గ్రామీణ ప్రాంతాల్లో మట్టిలో మాణిక్యాల ప్రతిభ,నైపుణ్యాలను వెలికి తీయడానికి క్రీడలు పడతాయని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.శనివారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ లో జ్యోతి ప్రజ్వలన,జాతీయ పతాకాన్ని,క్రీడల నిర్వహణ దాత ఈరసరపు యాదగిరి గౌడ్ క్రీడా పతాకాలను ఆయన ఆవిష్కరించి విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించి, తాలూకా స్థాయి కబడ్డీ,వాలీబాల్ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో చదువుకుని విద్యావేత్తలుగా తయారై సమాజానికి సేవలందించాలన్నారు.విద్యార్థులు విద్యతో పాటు తాలూకా,జిల్లా,రాష్ట్ర స్థాయి క్రీడలలో రాణించి మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. పాఠశాల అభివృద్ధిలో పార్టీలకతీతంగా ఏకమవ్వాలని,తన వంతు సహకారం కూడా అందిస్తానని తెలిపారు. మాజీ డీసీసీబీ డైరెక్టర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థుల్లో శారీరక దేహదారుఢ్యం,స్నేహభావం పెంపొందేందుకు తోడ్పడతాయన్నారు. అనంతరం విద్యార్థుల ప్రతిభను గుర్తించడానికి క్రీడల ఏర్పాటు చేసిన నిర్వాహకులు ఈరసరపు యాదగిరి గౌడ్ ని అభినందించి,సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ గుండాల,ఆలేరు ఎంపీపీలు తాండ్ర అమరావతి,గంధమల్ల అశోక్,జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖలీల్,పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి షర్ఫోద్దీన్ మాజీ ఎంపీపీ,జడ్పీటీసీలు ద్యాప కృష్ణారెడ్డి,కోలుకొండ యాదగిరి, ఎంపీటీసీ కొర్న నరేష్,తహశీల్దార్ జల కుమారి,ఎంపీడీవో దేవిక,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఆలేటి సంజీవరెడ్డి,యెలిపెద్ది రాంరెడ్డి స్మారక కళా నిలయం దాత యెలిపెద్ది శకుంతలా దేవి పూర్వ విద్యార్థులు ఏలూరి రాంరెడ్డి,ఇమ్మడి దశరథ,నేవూరి వెంకట్ రెడ్డి,అన్నెపర్తి యాదగిరి,పాడిశెట్టి వెంకన్న,ఎస్ కే.అబ్బాస్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను పక్కదోవ పట్టిస్తున్న పాలక, ప్రతిపక్షాలు

- సమ్మెకు సహకరించినందుకు ధన్యవాదాలు
- సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ,ఓటమికి గురైన బీఆర్ఎస్ ఒకరిపై ఒకరు విమర్శలు ప్రతి విమర్శలు చేసుకుంటూ ప్రజలను పక్కదో పట్టిస్తున్నారని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి విమర్శించారు.శనివారం ఆయన మండల కేంద్రంలో నవతెలంగాణ తో మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ప్రజలకు సినిమా చూపిస్తున్నారన్నారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి రెండు హామీలనే అమలు చేసిందన్నారు. ప్రజలకు ఇచ్చిన 400 హామీలను అమలు చేయాలంటే ఈ లెక్కన పోతుంటే ఐదేళ్ల కాలం సరిపోతుందా అని ప్రశ్నించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అహంకార పూరితంగా వ్యవహరించి ఓటమికి గురైన గత బిఆర్ఎస్ ప్రభుత్వం విమర్శలు ప్రతి విమర్శలు మాని ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని సూచించారు. చట్ట సభల్లో, ప్రజా వేదికలపై గాని అన్ పార్లమెంటరీ భాషను ఇరుపక్షాలు మానుకోవాలన్నారు.రాజకీయాలను కలుషితం చేయొద్దన్నారు.రాజకీయాలు ఆదర్శవంతంగాను విద్యావంతులకు, భవిష్యత్తు తరాలకు ఆదర్శవంత మైన వేదికగాను ఉండాలని సూచించారు. అందుకు అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు కృషి చేయాలని సూచించారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త గ్రామీణ బంద్ ను విజయవంతం చేసినందుకు కార్మికులకు రైతులకు ఉద్యోగులకు వ్యాపార సంస్థల యజమానులకు అన్ని వర్గాల ప్రజలకు దోనూరు నర్సిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈయన వెంట సిఐటియు మండల కన్వీనర్ రాచకొండ కృష్ణయ్య ఉన్నారు.



ప్రతి కార్యకర్త కుటుంబానికీ అండగా ఉంటాం

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు వివిధ ప్రమాదాల్లో మృతిచెందగా, వారి కుటుంబాలకు ,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల చొప్పున ఐదుగురి కుటుంబాలకు 10 లక్షల రూపాయల చెక్కులను శనివారం అందజేశారు. పార్టీ పరంగా కార్యకర్తలను ఆదుకోవాలని అధినేత కేసీఆర్ 2 లక్షల రూపాయల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. కార్యకర్తల కుటుంబాలకు ఆపద వస్తే వారిని ఆదుకోవాలని ఒక మంచి ఆలోచనతో కేసీఆర్ ఈ ఇన్సూరెన్స్‌ను తీసుకువచ్చారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందన్నారు. ఆలేరు పట్టణానికి చెందిన దయ్యాల బుచ్చమ్మ, మోటకొండూర్ మండలం తేర్యాలకు చెందిన పంజాల మత్స్య గిరి, యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూర్ కు చెందిన నల్ల శ్రీనివాస్, తుర్కపల్లి మండలం దత్తాయపల్లికి పోతురాజు సాయిలు, పల్లెపహాడ్ కు చెందిన దేశాపాండ బాలనరసింహలకు కేటీఆర్ చేతుల మీదుగా అందించామని పేర్కొన్నారు.

దామెర క్యాంప్ ఆఫీస్‌లో చలమల్ల కృష్ణారెడ్డి వర్గీయులతో భేటీ

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

కాంగ్రెస్ పార్టీ లో చేరిన చలమల్ల కృష్ణారెడ్డి శనివారం చౌటుప్పల్ మండలం దామెర క్యాంప్ ఆఫీస్ లో తన అనుచర వర్గీయులతో సమావేశం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీలో చేరి తొలిసారిగా దామెర క్యాంప్ ఆఫీస్ లో కార్యకర్తలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా చలమల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని చెప్పారు.పార్టీ అధిష్టానం ఎవరికి ఏ బాధ్యత అప్పజెప్పిన వారితో పాటు కలిసి పని చయడానికి సిద్ధంగా ఉంటానన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి రాంరెడ్డి దామోదర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు.. పార్టీ అధిష్టానం ఎవరికి టిక్కెట్ ఇచ్చినా వారి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. త్వరలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలసి ఆయనతోపాటు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు.ఈ కార్యక్రమంలో గూడూరు వెంకట్ రెడ్డి,నర్రి సత్తయ్య,సురివి నరసింహగౌడ్,బుట్టి సత్యనారాయణ,అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .



మైనింగ్ విస్తరణకు అత్యధికులు ఆమోదం

- అభిప్రాయాలు యథాతథంగా పర్యావరణ శాఖకు పంపుతాం
- కలెక్టర్ వెంకట్రావు
- ప్రభావిత ప్రాంతాలను జోన్లుగా గుర్తించాలి
- వైద్యశాల ఏర్పాటుకు కృషి
- నిబంధనల మేరకే పరిశ్రమ నిర్వహిస్తున్నాం
- పరిశ్రమ సీనియర్ ప్రెసిడెంట్ ఎంవీ.రమణమూర్తి



నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని సాగర్‌సిమెంట్ పరిశ్రమ మైనింగ్ విస్తరణకు శనివారం ప్రజాభిప్రాయ సేకరణ కలెక్టర్ వెంకటరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా అత్యధికులు మైనింగ్ విస్తరణకు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ప్రత్యక్షంగా 56 మంది పాల్గొనగా 53 మంది విస్తరణ కనుకూలంగా,ముగ్గురు వ్యతిరేకంగా మాట్లాడారు.326. 58హెక్టార్లలో మైనింగ్ విస్తరణ చేపట్టబోతున్నామని తద్వారా 3.3 మిలియన్ టన్నుల నుండి 5.4 మిలియన్ తన్నులవరకు వరకు పెంచుతున్నామని వెల్లడించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,20 ఏండ్లుగా పనిచేస్తున్న వారిని పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు.విద్యవైద్యం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని, పర్యావరణాన్ని కాపాడేందుకు విరివిగా చెట్లు నాటాలని సూచించారు.ఈవిషయాలపై కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు వెలిబుచ్చిన విషయాలను యథాతథంగా లైవ్ రికార్డు చేసి పర్యావరణ శాఖకు పంపిస్తామన్నారు.ప్రజలు వెలిబుచ్చిన అనేక అంశాలలో ముఖ్యంగా వైద్యం గురించి అడిగారని తప్పకుండా పరిశ్రమల వారితో మాట్లాడి ఆస్పత్రి నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు.క్యాన్సర్,గుండె సంబంధించిన డాక్టర్లను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తానన్నారు. మినరల్ ఫండ్స్ విషయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన చర్చించి మంచి నిర్ణయం తీసుకుంటామన్నారు.వెంటనే పర్యావరణ అధికారులు,రెవెన్యూ సిబ్బంది జాయింట్‌గా పరిశ్రమల ప్రభావిత గ్రామాలను జోన్లుగా గుర్తించాలన్నారు. అత్యధికంగా ప్రభావితమైన గ్రామాలను రెడ్‌జోన్లుగా,ఆరెంజ్, గ్రీన్ జోన్లుగా గుర్తించి నివేదికలు పంపాలని ఆదేశించారు.భూసమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. పెదవీడుకు చెందిన వేముల పద్మ మరికొందరు హైకోర్టులో ప్రజాభిప్రాయ సేకరణ పై పిటిషన్ వేశారని,హైకోర్టు వారు పిటిషనర్‌దారులను నేరుగా ప్రజాసేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించాలని ఆర్డర్ చేశారని,హైకోర్టు ఆర్డర్ చదివి వినిపించారు.పలుమార్లు పిటిషన్‌దారులను మాట్లాడేందుకు పిలిచినా రాకపోవడంతో చివరకు తమ అభిప్రాయాలను రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని కోరారు.అనంతరం పరిశ్రమ తరపున సీనియర్ ప్రెసిడెంట్ ఎంవీ.రమణమూర్తి మాట్లాడుతూ ప్రజలు వ్యక్తపరిచిన విధంగా,అధికారులు సూచించిన మేరకు తమపరిశ్రమ ద్వారా విద్యా, వైద్యం, ఉపాధితో పాటు ముఖ్యంగా పర్యావరణానికి హాని జరగకుండా నిబంధనల ప్రకారం పరిశ్రమ నడుపుతామన్నారు.డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి,హుజూర్‌నగర్, కోదాడ సీఐలు చరమందరాజు,రజితరెడ్డి ఆధ్వర్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, పర్యావరణ ఈఈ సురేష్‌బాబు,తహసీల్దార్ మంగ పాల్గొన్నారు.



పదవ తరగతి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్

నవతెలంగాణ-రామన్నపేట

ఈనెల 18న రామన్నపేట మండలంలోని శ్రీ హిందూ జూనియర్ కళాశాల ఆవరణంలో నిర్వహించబోయే పదవ తరగతి టాలెంట్ టెస్ట్ ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే నెలలో జరిగే వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల నైపుణ్యాలను పెంచడానికి, విద్యార్థుల భయాందోళన పోగొటే విధంగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చి తీదే విధంగా, పరీక్షలు అంటే భయపడొద్దు అన్నే ఆలోచన తో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ లు నిర్వహిస్తున్నామన్నారు. మండల వ్యాప్తంగా విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని టాలెంట్ టెస్ట్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో విద్యార్థి నాయకులు మహేష్, సురేష్, పవన్, నరేష్, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర 33వ బాల బాలికల సబ్ జూనియర్ కబడ్డీ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-చింతలపాలెం

తెలంగాణ రాష్ట్ర 33వ బాలబాలికల సబ్ జూనియర్ కబడ్డీ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయని ఆ టోర్నమెంట్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ మోర్తాల నాగిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలకేంద్రంలో నీటిపారుదల శాఖ మంత్రి కేప్టన్ ఎన్.ఉత్తమ్‌కుమార్ ఒడ్డి తెలంగాణ రాష్ట్ర 33వ బాలబాలికల కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి జిల్లాకు ఒక బాలురు, ఒక బాలికల జట్లు, పాల్గొన్నాయని, మొత్తం 66 జట్లు పాల్గొన్నాయని తెలిపారు.ఈ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయన్నారు.టోర్నమెంట్‌ను విజయవంతం చేసి, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా ఈ టోర్నమెంట్‌కు టీషర్టులు, షీల్డ్ లు, ఇతర సదుపాయాలకు సహకరించిన దాతలకు ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కుర్ర వెల్లయ్య, క్రిస్టఫర్, యాదయ్య గురుమూర్తి, తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ టి.నర్సింగరావు, సూర్యాపేట జిల్లా కమిటీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బెల్లంకొండ రామచంద్రగౌడ్, నామ నర్సింహారావు, నల్గొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు రామినేని భూలోకరావు, అంపైర్లు, కోచ్‌లు, తదితరులు క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్‌కు ఎప్పుడు చూసినా తాళం



- ఇబ్బందుల్లో ప్రజలు

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఉన్న ఆధార్ సెంటర్ గత మూడు నెలలుగా ఎప్పుడు చూసినా మూతపడే ఉంటుంది. మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు తహసీల్దార్ కార్యాలయంలోని ఆధార్ సెంటర్ తెరిచారా లేదా అని వచ్చి చూడడం నిత్యం శరామామూలైపోయింది. ఇక ప్రభుత్వాలు ప్రతి స్కీం కు ఆధార్ తప్పనిసరి అని నిబంధనలు పెట్టడంతో ఆధార్ సవరణలకు చేసుకోవాలన్న లేదా కొత్తగా ఆధార్ నమోదు చేసుకోవాలన్న ప్రజలకు తిప్పలు తప్పడం లేదు.విద్యార్థులు తమ పాఠశాలలకు డుమ్మాలు కొట్టి మరి రోజుల తరబడి ఆధార కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు.ఉదయం మొదలుకొని సాయంత్రం వరకు గంటల కొలది ఆధార్ కేంద్రాల వద్ద నిత్యం ప్రజలు బారులు తీరుతున్నారు.అత్యవసరం ఉన్న వారు ఇతర మండలాలకు వెళ్లి ఆధార్ నమోదు చేసుకోవడం జరుగుతుంది.ఇక ఇతర ప్రాంతాలకు వెళ్లలేని వృద్ధులు, వికలాంగుల బాధ వర్ణ రహితం.ఇలా తమ వ్యవసాయ, ఇతర పనులను పక్కకు పెట్టి రోజుల తరబడి ఆధార కేంద్రాల వద్దకు జనం వస్తూ పోతు ఉన్నారు.సరిగ్గా ఇంక తెల్లవారకముందే ఆధార్ సెంటర్ ఎప్పుడు తెరుస్తారోనని దేవుడి దర్శన కోసం ఎదురుచూసినట్టుగా ఉంది నిత్యం మండల ప్రజల తీరు.ఇదే అదునుగా చూసుకొని కొంతమంది ఆధార్ సెంటర్ నిర్వాహకులు అధిక మొత్తంలో రుసుములు వసూలు చేస్తున్నట్టు మండల వ్యాప్తంగా వినికిడి. తాసిల్దార్ కార్యాలయంలోని ఆధార్ కేంద్రం గురించి అడిగినప్పుడల్లా త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పడం అధికారులకు మామూలు అయిపోయిందని,ప్రతిరోజు కళ్ళ ఎదురుగా ఉన్న ఆధార్ సెంటర్ పైనే అధికారుల నిర్లక్ష్య వైఖరి ఇలాగా ఉంటే ఇక ఇతర సెంటర్ లపై నిఘా ఏ విధంగా ఉంటుందో నని మండల ప్రజలు అధికారుల తీరుపై మండిపడుతున్నారు.త్వరగా అధికారులు చొరవ తీసుకొని మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఉన్న ఆధార్ సెంటర్ ను తెరిచి సేవల కొనసాగించాలని ప్రజలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు.

ఆధార్ సేవలను పున: ప్రారంభించాలి-ఏర్పుల యాదయ్య

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి



మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న ఆధార్ సెంటర్ లో సేవలను నిలిపివేయడంతో మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఆధార్ నమోదుకు చాలా ఇబ్బందులు పడుతున్నారు .అత్యవసరం అనుకుంటే ఇతర మండలాలకు వెళ్లి ఆధార్ నమోదు చేసుకోవడం జరుగుతుంది.అధికారులు చొరవ తీసుకొని తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న ఆధార్ సెంటర్ ని పునః ప్రారంభించాలి.

ఆధార్ సేవలను పున: ప్రారంభిస్తాం

తహసీల్దార్ బక్క శ్రీనివాసులు



సాంకేతిక కారణాలవల్ల తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న ఆధార్ సెంటర్ పనిచేయటం లేదు. నమన్యను గతంలోనే పై స్థాయి అధికారులకు వివరించడం జరిగింది. సోమవారం నుండి తహసీల్దార్ కార్యాలయంలో ఆధార్ సేవలను అందుబాటులోకి తెస్తాం.

రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ సభ్యులుగా సుధీర్‌రెడ్డి

- నియామకం పట్ల హర్షం చేసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ సభ్యులుగా తిరుమలగిరి మున్సిపల్ కేంద్రానికి చెందిన సంకేపల్లి సుధీర్‌రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం,సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారు.ఈయన 15 ఏండ్లుగా కాంగ్రెస్‌లో రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉంటూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితునిగా ఉన్న ఈయన్ను రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ సభ్యులుగా నియమించడం పట్ల కాంగ్రెస్ మండలకమిటీ ఆధ్వర్యంలో అతనిమిత్రులు బాణాసంచాలు కాల్చుతూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు ఎల్సోజు నరేష్, తుంగతుర్తి నియోజకవర్గ ప్రెస్ ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, తిరుమణి యాదగిరి, ధరావత్ జుమ్మిలాల్, హీరూనాయక్, దాచేపల్లి వెంకన్న, కౌన్సిలర్ భాస్కర్‌నాయక్, గిలకత్తుల రాము గౌడ్,రాము నాయక్, కస్తూరి ప్రభాకర్, ఎండి కలీం పాల్గొన్నారు.

క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో స్వపరిపాలనా దినోత్సవం



నవతెలంగాణ-రామన్నపేట

మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం స్వపరిపాలనా దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రజాప్రతినిధులుగా మణి చరణ్, ప్రణయ్, గణేష్, శివారెడ్డి, లిఖిత, మత్స్యగిరి, కిరణ్, అభినవ్, అధికారులు గా హంసిక, ఐశ్వర్య, మత్స్యగిరి, పరుశరాం, క్రిష్ణవేణి తదితరులు వ్యవహరించారు. అనంతరం నిర్వహించిన సభలో ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించిన విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జె. మణి అభినందించి, బహుమతులు అందజేశారు. ప్రజాప్రతినిధులుగా వ్యవహరించిన విద్యార్థులు నిజమైన ప్రజాప్రతినిధులుగా కాన్వాయ్ తో ఊరేగింపుగా పాఠశాలకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రషీద్, మురళి, నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన పెద్దగూడెం జాతర



నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పెద్దగూడెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ అదిశంకర పార్వతి సమేత జడల రామలింగేశ్వర స్వామి జాతర అట్టహాసంగా ప్రారంభమాయ్యాయి. శనివారం స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఈ ఉత్సవాలకు మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామానికి చెందిన ఉడుతూరి శ్యామ్ సుందర్ రెడ్డి,గీత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారంఅగ్నిగుండాలు, బోనాలు వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ శామ్‌రెడ్డి లింగారెడ్డి, చెన్ను కోటిరెడ్డి, మాజీ సర్పంచులు కూన్ రెడ్డి మల్లారెడ్డి, దయాల లక్ష్మి పవన్, అచ్చిరెడ్డి, సుబ్బారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చందా నాగిరెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, ఉడుతరి నారాయణ రెడ్డి, వెంకటయ్య, పోశం కోటిరెడ్డి, దేవాలయ ధర్మకర్త గుర్రం శంకర్ నాగలక్ష్మి కూన్‌రెడ్డి రాంరెడ్డి, నడ్డి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగుతున్న శీతాకాల శిబిరం



నార్కట్‌పల్లి : మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల .విద్యార్థిని విద్యార్థులు చెరువుగట్టులో రెండో రోజు శనివారం ప్రత్యేక శిబిరంలో పాల్గొన్నారు. రెండోరోజు కార్యక్రమంలో భాగంగా చెరువుగట్టు దేవాలయ ప్రాంగణంలో పరిసర ప్రాంతాల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు భక్తులకు క్యూ లైన్ లో నిలబెట్టడం పోలీస్ సిబ్బందికి ట్రాఫిక్‌లో సహాయం చేయడము వృద్ధులను వికలాంగులకు తీసుకు వెళ్లడం ఆలయంలో దర్శనం చేయించడం, మహిళా వాలంటీర్లు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వచ్చిన భక్తులకు మంచినీటి సహాయం చేశారు. వాలంటీర్లు పరిసరాలను శుభ్రంగా ఉంచడము ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఒగ్గు సైదులు పర్యవేక్షణలో కొనసాగుతున్నది

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడలోని షాబునగర్‌లో గల సాయిగీత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ గుంటూరు వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ గుంటూరు గీత మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో వికాసాన్ని నింపేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఫీ, నసీర్, లతీఫ్, చారి, నాగలక్ష్మి, రజియా, జ్యోతి, అనిత, అషు తదితరులు పాల్గొన్నారు.



రూ.10వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని శనివారం సాయిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన తోకల వెంకటయ్య అకస్మాత్తుగా చనిపోయారు. దీంతో మృతుని కుటుంబానికి మండలంలోని మాల్‌లో ఉన్న పగడాల కనకయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సదంర్భంగా ఆ ఫౌండేషన్ చైర్మెన్ ముత్తు మాట్లాడారు. నాలుగేండ్లుగా చుట్టుపక్కల గ్రామా ల్లోని నిరుపేదలకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అండగా ఉంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిరెడ్డిగూడెం సర్పంచ్ కేశగోని రవీందర్‌గౌడ్, ఎంమల్లేపల్లి సర్పంచ్ మర్ల వెంకటయ్యయాదవ్, పీకే మల్లేపల్లి సర్పంచ్ అమర్నాథ్‌గౌడ్, మునుకుంట్లశ్రీనివాస్, యాచారంసత్యనారాయణ, గండేటి జంగయ్య, మునుకుట్లయాదయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎంజీయూ అభివృద్ధికి రూ.100కోట్లు కేటాయించాలి

- సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలని డిమాండ్
- బకాయి మెస్‌చార్జీలు విడుదల చేయాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖమ్మం పాటి శంకర్



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మాగాంధీ యూనివర్సిటీ అభివృద్ధికి రూ.100కోట్లు కేటాయించాలని, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయా లని , బకాయిలో ఉన్న మెస్ ఛార్జీలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖమ్మం పాటి శంకర్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మహాత్మా గాంధీ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ముందు విద్యార్థులతో కలిసి శనివారం నిరసన చేపట్టారు ఈ సందర్భంగా శంకర్ , డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లంమహేష్ మాట్లా డుతూ యూనివర్సిటీ విద్యార్థులకు మెస్ చార్జీలు విడుదల చేయకుండా విద్యార్థిని, విద్యార్థుల చదువులు ఏ విధంగా ముందు కు పోతాయని ప్రశ్నించారు. యూనివర్సిటీ లో విద్యార్థినులు హాస్టల్ లో వసతి సరిపోకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .అమ్మాయి హాస్టల్లో అదనపు గదులు పెంచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా యూనివర్సిటీనీ అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ యూనివర్సిటీ లను అభివృద్ధి చేయకుండా ప్రయివేటు యూనివర్సిటీ లకు రెడ్ కార్పెట్ పర్చడం దుర్మార్గమన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ , మల్లేష్, సురేష్, నవీన్, రాజు, తుకారాం,మధు, శ్రీకాంత్, మాళ్లా, స్వాతి, అనూరాధ, లచ్చిరాం, నక్షత, మౌనిక పాల్గొన్నారు.

అడుగంటుతున్న భూగర్భ జలాలు

- యాసంగి సాగు 4 లక్షల ఎకరాలే.. !
- ఎండుతున్న వరిచేలు
- ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-నల్లగొండటౌన్

వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. బోరు బావుల్లో నీరు లేక సాగు చేసిన వరిచేలు ఎండిపోతున్నాయి. జిల్లాలో వానకాలంతోపాటు యాసంగి సీజన్‌లోనూ రైతులు వరి పైరునే ఎక్కువగా సాగు చేస్తారు. ఇక్కడ నాగార్జున సాగర్‌తోపాటు ఆ ప్రాజెక్టులో అంతర్భాగమైన ఏఎంఆర్పీ కింద ఎక్కువగా రైతులు వరి వేస్తారు. సాగర్‌లో ఎడమకాల్వ కింద 1.80 లక్షల ఎకరాల ఆయకట్టు ఉన్నాయి. ఈసారి సాగర్ ప్రాజెక్టులోనీరు లేనందున బోరు బావులను నమ్ముకొని 30వేల ఎకరాలకు మించి సాగు చేయలేదు. 2.20 లక్షల ఎకరాల ఆయకట్టు ఉన్న ఏఎంఆర్పీ హైలెవల్, లోలెవల్ ప్రాజెక్టుల్లో కూడా నీటి నిల్వలు లేవని, నీటి విడుదల చేయలేమని అధికారులు ప్రకటించడంతో సగం మేర మాత్రమే సాగు చేశారు. ఈ ప్రాజెక్టు పరిధిలో ఎక్కువగా బోర్ల ద్వారానే పంటలు పండిస్తున్నారు. పంటల చివరి వరకు నీరు సరిపోతుందో లేదోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇక మూసీ ప్రాజెక్టు కింద 30వేల ఎకరాల్లో వరి సాగు జరిగింది.

జిల్లాలో యాసంగి సాగు ప్రణాళిక జనవరి-31తో ముగిసింది. ఈ ఏడాది యాసంగిలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 5.81లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు అవుతాయని వ్యవసాయ అధికారులు అంచనా వేయగా 4.01లక్షల ఎకరాల్లోనే (83శాతం) సాగు అయ్యింది. ఇందులో అత్యధికంగా వరి 3,79,696 ఎకరాలు, వేరుశనగ 17,715, జొన్న 1,069, పెసర 1,684, మొక్క జొన్న, ఆముదం, మినుము, బొబ్బర 1,100 ఎకరాల్లో సాగవుతున్నాయి. గడిచిన తొమ్మిదేండ్లుగా సాగు విస్తీర్ణం ఏటికేడు పెరుగగా ఈ సారి వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ శాఖ అంచనాలు తప్పాయి. నాగార్జున సాగర్ ప్రాజెక్టులో నీరు లేనందున ఎడమ కాల్వతో పాటు ఏఎంఆర్పీ కెనాల్ కింద ఉన్న ఆయకట్టు సాగులోకి రాలేదు. వీటి కిందనే మెజారిటీ సాగు భూములు ఉండగా అక్కడక్కడ బోర్లు ఉన్న రైతులతో పాటు నాన్ ఆయకుట్టు రైతులు సాగు చేయటంతో ఆ మాత్రం పంటల సాగు అవుతున్నది. ప్రస్తుతం బోర్లలో రోజురోజుకూ నీటి లభ్యత తుగ్గుతుండటంతో పొట్ట దశలో నీరు ఏ మేరకు సరిపోతుందోనని రైతులు ఆందోళనలో చెందుతున్నారు.



జిల్లాలో తగ్గిన నీటి మట్టం....

జిల్లాలో గతేడాది జూన్ నుంచి ఇప్పటి వరకు సరిపడా వర్షాలు లేకపోవడంతో చెరువులు, కుంటలు నిండలేదు. దాంతో బోర్లు, బావుల్లో నీటి మట్టం తగ్గింది. జిల్లాలో 14 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. మరో రెండు నెలలు పోతే ఆయా మండలాల్లో నీటి నిల్వలు బాగా తగ్గే అవకాశం ఉంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.



పార్లమెంట్ వెబ్‌సైట్‌లో రావి నారాయణరెడ్డి వివరాలు పొందుపర్చాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భారత పార్లమెంట్ వెబ్‌సైట్‌లో కామ్రేడ్ రావి నారాయణరెడ్డి వివరాలు పొందుపరచాలని కోరుతూ శనివారం రావి నారాయణరెడ్డి సేవా సంస్థ నిర్వాహకులు ప్రధానమంత్రి కార్యాలయానికి స్పీడ్ పోస్ట్ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర్య భారత దేశ మొట్ట మొదటి పార్లమెంటును 1952 సం.లో ప్రారంభించింది కీ.శే. రావి నారాయణ రెడ్డి అని, 1952 సం.లో జరిగిన మొట్ట మొదటి లోక్ సభ సార్వత్రిక ఎన్నికలలో, నల్లగొండ లోక్ సభ నియోజక వర్గం నుండి, దేశంలోనే అత్యధిక మెజారిటీ సాధించి, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయి పటేల్ లాంటి ఉద్దండుల కంటే కూడా ఎక్కువ మెజారిటీ సాధించిన వ్యక్తిగా రావి నారాయణ రెడ్డి కి ఆ గౌరవం దక్కిందన్నారు. మొట్ట మొదటి లోక్ సభ స్పీకర్ జి ఎం మావలాంకర్ లాంటి వివరాలు పొందు పరచినారు. మొట్ట మొదటగా లోక్ సభ ప్రారంభించిన వారి వివరాలు పేర్కొనలేదు. మొట్ట మొదటి లోక్ సభ ప్రారంభకులు రావి నారాయణ రెడ్డి వివరాలు కూడా లోక్ సభ వెబ్ సైట్లో పొందు పరచాలని కోరుతూ, రావి నారాయణ రెడ్డి సేవా సంస్థ (రి.నం.669/2023) , భారత ప్రధాని నరేంద్ర మోడి ని కోరుతూ ఈ రోజు లేఖ రాశారు . ఈ లేఖను రిజిస్టర్ స్పీడ్ పోస్టు ద్వారా ప్రధానమంత్రి కార్యాలయానికి, వెబ్ సైటు వివరాల కాపీ జతచేస్తూ పోస్టు చేయడం జరిగిందనీ సభ్యులు తెలిపారు.

ప్రారంభమైన తుంగతుర్తి జాతర

- వైభవంగా శ్రీ స్వయంభూ పార్వతి సమేత సోమేశ్వరస్వామి కల్యాణం
- జాతీయస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం తుంగతుర్తి గ్రామంలో శ్రీశ్రీశ్రీ స్వయంభూ పార్వతి సమేత సోమేశ్వర స్వామి జాతర సందర్భంగా తెలుగురాష్ట్రాల స్థాయి పురుషుల కబడ్డీపోటీలు శివసాయి యూత్ ఆధ్వర్యంలో శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలనుజిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు శిరసనగండ్ల లక్ష్మి నర్సింహారావు, ప్రముఖ కాంట్రాక్టర్ శిరసనగండ్ల ప్రదీప్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ జెండా, క్రీడాపోటీలకు సంబందించిన జెండాలను ఆవిష్కరించి ప్రారంభించారు. మ్యాట్ పై డే అండ్ నైట్ మూడురోజుల పాటు జరిగే పురుషుల కబడ్డీ పోటీలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలలో టాప్ 10లో వున్న 15 టీములను ఆహ్వానిస్తున్నారు. ఇన్విటేషన్ కబడ్డీ పోటీలను తిలకించుటకు ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచే కాకుండా రెండు తెలుగురాష్ట్రాల నుండి అభిమానులు, క్రీడాకారులు భారీ సంఖ్యలో రానున్నారు. దీనికి గాను నిర్వాహకులకు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ఈ పోటీలలో ప్రథమ బహుమతి 50వేలు, రెండవ బహుమతి,40వేలు, మూడవ బహుమతి రూ.30వేలు, నాల్గో బహుమతి రూ.25 వేలు, ఐదవ బహుమతిరూ.20వేలు, ఆరవ బహుమతి రూ.15వేలు, ఏడవబహుమతి రూ.12వేలు, ఎనిమిదవ బహుమతిరూ. 10 వేలు ప్రయిజ్ మనీతో షీల్డులు బహుకరించడం ఎంతో శుభసూచకమని తెలిపారు. నియోజకవర్గంలో ఇంత పెద్దఎత్తున క్రీడాపోటీలు నిర్వహిస్తున్న శివసాయి యూత్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పీఈటీల సహకారంతో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుంటుక పెద్దసైదిరెడ్డి, దుగ్యాల శంకర్, పల్లెబోయిన సత్య నారాయణ, ఇరుమాదిశ్రీనివాస్‌రెడ్డి, దేవాలయ చైర్మెన్‌సాంబయ్య, దారెడ్డిహర్షవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కర్తయ్య,కాంగ్రెస్ నాయకులు గుంటుక సైదిరెడ్డి ,గ్రామస్తులు పాల్గొన్నారు.



ఉపసర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని రాస్తారోకో

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఫోర్జరీ సంతకాలతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న గ్రామ ఉప సర్పంచ్ హాయ్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. దొంగ స్టాంపులు పంచాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసి అమాయక ప్రజలను మోసం చేస్తూ ప్రభుత్వ భూమిని అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఉప్పరగొని సంజీవ పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య, నాయకులు లారీ బిక్షం, తెలంగాణ బిక్షం,ఏర్పుల అంజమ్మ,వడ్డేపెల్లి రాములు,పాలకుర్ల సతీష్ గౌడ్,చింతకింది ఉషా,రాచకొండ గిరి,కొష్ప సత్యనారాయణ,ఎడ్ల సత్తయ్య,ఉప్పల శ్రీను, బుగ్గ రాములు,అంజయ్య,ఏరోళ్ల వసంత,మెగావాత్ నర్సిహ్మ ,బాలకృష్ణ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

670 ప్రయివేట్ హాస్పిటల్స్ సిబ్బందికి అవగాహన

- ప్రయివేట్‌ఆస్పత్రుల్లో రోగుల వివరాలను తెలియజేయాలి
- మార్చి 3న పల్స్‌పోలియోను విజయవంతం చేయాలి
- డీఎంహెచ్‌ఓ కొండల్‌రావు



నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్గొండ జిల్లావ్యాప్తంగా 670 ప్రయివేట్‌ఆస్పత్రుల్లోని వైద్య సిబ్బందికి ఆయా ఆసుపత్రులలో వచ్చే రోగుల వివరాలను ఆన్‌లైన్ క్రోడీకరించి డీఎంహెచ్‌ఓ కార్యాలయానికి సమాచారం అందించాలని, అందుకు అవగాహన శిబిరం నిర్వహించామని డీఎంహెచ్‌ఓ కొండల్‌రావు తెలిపారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలో మార్చి3న నిర్వహించనున్న పల్స్‌పోలియోను విజయవంతం చేసేందుకు సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడారు. ప్రయివేట్ ఆస్పత్రిలో వచ్చే గర్భిణులు, టీకా వివరాలు డెంగ్యూ, టీబీ, తదితర వ్యాధుల చికిత్స కోసం వచ్చే వారి వివరాలను తప్పనిసరిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో తెలియజేయాలన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో శనివారం ప్రయివేట్ ఆస్పత్రి సిబ్బందికి అవగాహన కల్పించామన్నారు. మిర్యాలగూడ డివిజన్ స్థాయి ప్రయివేట్ ఆస్పత్రి సిబ్బందికి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. మార్చి 3న జరగనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరూ బాధ్యతగా పని చేయాలన్నారు. మిర్యాలగూడలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో జరిగిన సంఘటనపై విచారణ చేశామని నివేదిక ఉన్నతాధికారులకు అందజేయున్నట్టు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో విద్యార్థులకు సంవత్సరానికి రెండుసార్లు వైద్య పరీక్షలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్ కేస. రవి పాల్గొన్నారు.



పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్యకు ఘనసత్కారం

నవతెలంగాణ-భువనగిరి

అరుదైన చిందు యక్షగానని అలుపెరగకుండా ఊపిరిపోస్తున్న గడ్డం సమ్మయ్య ను కేంద్రం పద్మశ్రీ అవార్డు ప్రకటించిన సందర్భంగా స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్యకు ఘన సత్కారం చేసి జ్ఞాపికను, బహుమతులను, పారితోషకాన్ని అందజేశారు. పద్మశ్రీ అవార్డుతో తెలంగాణగాలో ఉన్న మాణిక్యాలను మరోసారి దేశానికి పరిచయం చేసినట్టు అయ్యిందన్నారు. ఈ సందర్భంగా గడ్డం సమ్మయ్య మాట్లాడుతూ స్కై ఫౌండేషన్ గురించి మా జనగామ జిలాల్లోనే విన్నాను, ఈ సంస్థ వారు చేస్తున్న సేవలు చాల మంచిగా ఉన్నాయని అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్, ఓ. పావని, సేవ సభ్యులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి


- జిల్లా ప్రధానన్యాయమూర్తి జయరాజ్

నవతెలంగాణ-భువనగిరి

నేటి వేగవంతమైన జీవన విధానంలో ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ జయరాజ్ కోరారు శనివారం స్థానిక జిల్లా కోర్టులో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు జయరాజ్ అదనపు సివిల్ చర్చ్ కే దశరథ రామయ్య ఆధ్వర్యంలో ఎయిమ్స్ బీబీనగర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో క్యాన్సర్ వ్యాధి గుర్తింపు నివారణ చికిత్స అంశంపై అవగాహనా సదస్సు , రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి వేగవంతమైన జీవన విధానములో ఆరోగ్యముపై శ్రద్ధ తక్కువై, అనేక రకాల వ్యాధులపై అవగాహన , జాగ్రత్త లేక ఆర్థికంగా, జీవనపరంగా నష్టపోతున్నారని తెలిపారు. నేటి వాతావరణ కాలుష్యం, ఆహార శుద్ధి క్రమశిక్షణ లేకపోవటం వల్ల క్యాన్సర్ ఇతర వ్యాధులు మనిషి జీవితాన్ని అంతం చేస్తున్నాయన్నారు. రాజ్యాంగములోని హక్కులు, సమ న్యాయం, అర్హులైన వారికి న్యాయ సహాయం అందించటానికి న్యాయ సేవ సంస్థ చట్టం రూపొందిందని తెలిపారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె. మారుతి దేవి మాట్లాడుతూ వివిధ రకాల క్యాన్సర్ వ్యాదికి గురై చాలా మంది బాదపడుతున్నారని ఈ వ్యాధిని ముందుగా గుర్తించి తగు చర్యలు తీసుకోవటములో జాగ్రత్త వహించాలని తెలిపారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ కె. దశరథ రామయ్య మాట్లాడుతూ న్యాయ సేవ సంస్థ ద్వారా జిల్లాలో చట్టాలపై అవగాహన, న్యాయ సహాయం, లోక్ అదాలత్ ల ద్వారా అధిక కేసుల పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఐఐఎంఎస్, బీబీనగర్ వైద్యులు డా. వాహిని , వైద్యుల బృందం మరియు జిల్లా వైద్యులు డా. అనిల్ మరియు వైద్య బృందం, ఆశావర్కర్లు క్యాన్సర్ కారకాలు, గుర్తింపు, చికిత్స అంశాలపై కార్యక్రమములో పాల్గొన్నవారికి పిపిటి ద్వారా అవగాహన కల్పించారు.



కార్యాక్రమములో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ డి.నాగేశ్వర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ జి. కవిత, భువనగిరి న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య, కార్యదర్శి సి.హెచ్. రాజశేఖర్ రెడ్డి, న్యాయవాదులు, భువనగిరి కోర్టుల సిబ్బంది పాల్గొన్నారు. కార్యాక్రమములో న్యాయవాదులు రక్తదాన శిబిరం ద్వారా రక్తదానం చేశారు.



సన్‌షైన్‌లో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-చండూరు

స్థానిక సన్‌షైన్ పాఠశాలలో శనివారం స్వపరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా ,రాజకీయ నాయకులుగా విద్యాశాఖ అధికారులుగా, జిల్లా కలెక్టర్లుగా వ్యవహరించారు. పాఠశాలలో మధ్యాహ్నం నిర్వహించిన కార్యక్రమంలో బతుకమ్మ ఆటపాటలతో కల్వకుంట్ల చంద్రశేఖర రావు వేషధారణలో విద్యార్థులు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. శాసనసభ కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కోడి వెంకన్న , డైరెక్టర్ కోడి సుష్మా , ప్రిన్సిపల్ రవికాంత్ లతీఫ్ పాషా, ఉపాధ్యాయులు , విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

శివపార్వతుల కల్యాణకట్నం రూ.9,90,520

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

శ్రీ పార్వతీజడలరామలింగేశ్వర స్వామి దేవస్థానం, చెర్వుగట్టు నందు శనివారం తెల్లవారుఝామున 4.00 గంటలకు శ్రీ పార్వతీపరమేశ్వరుల కల్యాణమహోత్సవానికి భక్తులు సమర్పించిన కట్నాలను లెక్కించగా రూ.9,90,520 వచ్చిందని ఆ ఆలయ ఈవో సిరికొండ నవీన్ తెలిపారు. గతేడాది 2023లో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల కల్యాణకట్నాల హుండీ ఆదాయం రూ.6,18,725 వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ కె.మహేంద్రకుమార్ (సహాయ కమిషనరు, దేవాదాయధర్మాదాయ శాఖ, నల్లగొండ దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్. నవీన్, దేవాదాయ ధర్మాదాయ శాఖ డివిజన్ పరిశీలకురాలు ఎం.వెంకటలక్ష్మి, ఏపీజీవీబీ బ్రాంచి సిబ్బంది, దేవాలయాల డిప్యూటేషన్ సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

రసాయన శాస్త్ర నైపుణ్య అభివృద్ధికి ఐదు లక్షల రూపాయల విరాళం

నవ తెలంగాణ -నార్కట్ పల్లి

ఉస్మానియా విశ్వవిద్యాలయ రిటైర్డ్ ప్రొఫెసర్ కే శివరాజ్. హైదరాబాదుకు చెందిన ప్రముఖ ఫార్మాసిటికల్ సంస్థ ఎంఎస్ఎన్ లేబరేటరీస్ వారి ఆర్థిక సహకారంతో రసాయన శాస్త్ర రంగంలో నైపుణ్య అభివృద్ధికి గాను విశ్వవిద్యాలయానికి ఐదు లక్షల రూపాయలను విరాళంగా సమర్పించి ప్రతి ఏటా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకురాలు ఆచార్య వసంత తెలిపారు. శనివారంమహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగంలో మన్నే అచ్చిరెడ్డి స్మారకార్థ ఉపన్యాసం. స్పెక్ట్రా అండ్ మాలిక్యులర్ స్ట్రక్చర్ అంశంపై ప్రసంగించారు రసాయన శాస్త్ర విభాగంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తాము ఎదిగి గెలిచి నిలిచిన రంగంలో నిష్ణాతులను తయారు చేయడానికి ముందుకు వచ్చిన సంస్థను, సంస్థ ప్రతినిధులను ప్రశంసించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు శివరాజ్ ఐ ఆర్, యు వి, ఎన్ఎంఆర్, ఈ ఎస్ ఆర్ మరియు మాస్ స్పెక్ట్రా వంటి అంశాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎన్ లాబరేటరీ చైర్ చైర్ పర్సన్ ఆచార్య వసంత, విభాగ అధిపతి రూపా, డా దోమల రమేష్, ఆచార్య అన్నపూర్ణ, డా జ్యోతి , శ్రీధర్ తిరుపతయ్య శంకరాచారి రవీందర్ రెడ్డి, అమరేందర్ అభిలాష తదితర అధ్యాపకులు పాల్గొన్నారు

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పరీక్ష ఫలితాల్లో చంద్రకళకు స్టేట్ 2వ ర్యాంకు



నవతెలంగాణ-నకిరేకల్

టీఎస్ పీఎస్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఫలితాలను శుక్రవారం బోర్డు ప్రకటించింది. ఈ ఫలితాల్లో నకిరేకల్ పట్టణానికి చెందిన గంగాధర చంద్రకళ స్టేట్ రెండో ర్యాంక్ సాధించారు. భర్త, అత్తమామల ప్రోత్సాహంతో పాటు లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ స్టడీ హాల్ సదుపాయం, వాసవి ఫౌండేషన్ సహకారం వల్ల డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పరీక్ష ఫలితాల్లో స్టేట్ రెండో ర్యాంక్ సాధించారని చంద్రకళ తెలిపారు. స్టేట్ ర్యాంక్ సాధించిన చంద్రకళను పలువురు అభినందించారు.

గ్రామాల్లో నీటి సమస్య పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



వేసవిలో గ్రామాలలో మంచినీటి సమస్య తలెత్తకుండా నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు శనివారం మండలపరిధిలోని కొత్తబాయి గ్రామంలో బోరుబావిలో బోర్ బండితో ప్రెస్సింగ్ చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో నీటిఎద్దడి తలెత్తకుండా ఉండేందుకు ప్రతి గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం కోసం బోరుబావులను ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ రాణిరాజు, మంగ్యానాయక్, మాజీ ఎంపీటీసీ రామస్వామి, ఏరుకొండ రాము, పిల్లికృష్ణ,శేఖర్, యాదగిరి పాల్గొన్నారు.

పెద్ద పూజలో... మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ -కొండమల్లేపల్లి



మండల పరిధిలోని గౌరికుంట తండా గ్రామంలో శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన పెద్ద పూజ కార్యక్రమంలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవచింతలతో ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత నెలకొంటుందన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆర్ దసురు నాయక్, మాజీ సర్పంచ్ రామావత్ రాజేశ్వరి దీప్లా నాయక్, ఆర్ తులసి రామ్ నాయక్, బొడ్డుపల్లి కృష్ణ, శివ, బావోజి తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసులకు ఆర్థిక సహాయం చేసిన గుత్తా అమిత్ రెడ్డి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఇటీవల చిట్యాల రామన్నపేట రహదారిపై 45 రోజుల క్రితం ప్రమాదానికి గురైన చిట్యాల మాజీ ఎంపీటీసీ గుండెబోయిన సైదులు తమ్ముడు గుండె బోయిన శ్రీనివాస్ ను ఆయన నివాసంలోశనివారం 50 వేల రూపాయల ఆర్థిక సాయం చేసిన గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్ల అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, గుండెబోయిన సైదులు, రంగా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలనా దినోత్సవం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కేశ బోయిన రమ్య, జిల్లా కలెక్టర్ గా కేశబోయిన రాము , జిల్లా విద్యాశాఖాదికారిగా శిగపట్ల చందన, జిల్లా ఉప విద్యాశాఖాధికారిగా ఎడవెళ్లి నిఖిల్ కార్తిక్, ఎంపీడీవో గా పురం అక్షిత, ఎమ్మార్వో గా శిగపట్ల చరణ్, ఎంఈఓ గా ఎడవెళ్లి సాహితీ, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గా నక్క ఉదయ్ లతో పాటు విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలను చక్కగా పోషించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎస్‌కె మహమ్మద్ మాట్లాడుతూ స్వపరిపాలన వల్ల వృత్తి లో ఉండే సాధక బాధకాలను విద్యార్థులు అనుభవ పూర్వకంగా తెలుసుకుంటారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు జానపాటి పుష్పలత, చింతమల్ల కల్పన ,తేజావత్ రత్న, అటెండర్ భూలక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

త్రిపురారం : మండలంలోని చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలనా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు విద్యాశాఖ మంత్రిగా, ఎంపి, ఎమ్మెల్యే, కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జెడ్పీటిసి, సర్పంచ్, విద్యా కమిటి చైర్మన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులుగా పాత్రలు పోషించి ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైదిరెడ్డి, ఉపాధ్యాయులు గోపీ, సత్యనారాయణ, సైదయ్య అంజమ్మ, సైదులు, మక్ల నాయక్, నర్సింహా స్వామి, మాలోథ్ దశరథ్ నాయక్, శ్రీదేవి, శ్రీనివాస్, దుర్గా మల్లేశ్వరి, జ్యోతి, తిరుపతమ్మ విజయలక్ష్మి, రాము, విద్యార్థి అధికారులు, ప్రజాప్రతినిదులుగా వ్యవరించిన విష్ణు, అంజి, శ్రీధర్,సేవలాల్, పాకాల శ్రుతి, రూప, స్పందన, అనిత, అశ్విని,హేమలత,వెన్నల,సౌజన్య, గౌతం, ఉదయ్ కుమార్, శ్రీరాం, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : మండలంలోని చలకుర్తి జెడ్పీహెచ్ఎస్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌గా బ్రాహమ్మని, జాయింట్ కలెక్టర్ లిఖిత ఎంపీడిఓ గా శిరీష, జిల్లా విద్యాశాఖ అధికారిగా రుత్విక్, డిప్యూటీ డిఈఓ గా కృష్ణ వేణి, ఎంఈఓ గా ఉష, ప్రదానోపాధ్యాయులుగా అనూష వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ లక్ష్మి మాట్లాడుతూ మీరు భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉద్యోగాలు సంపాదించి ప్రజలకు సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఝార్జీ, సైదా నాయక్, శ్యామ్ బాబు, నారాయణ రెడ్డి, శాబుద్దీన్, రేణుక, జెస్సిక, ఉమామహేశ్వరీ, సహదేవి, శాంత తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లి

చింతపల్లి : విద్యార్థి, విద్యార్థినులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి. విద్యార్థి,విద్యార్థినులు వారి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కుర్మేడు ఎక్స్ రోడ్ నవోదయ మోడల్ పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...మనం వేసే ప్రతి అడుగు మన పిల్లలకు మార్గదర్శకం కావాన్నారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు.అనంతరం పాఠశాల యాజమాన్యం కంకణాల వెంకట్ రెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో కుర్మేడు ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతుల జంగయ్యగౌడ్ ఉపాధ్యాయులు వంశీ, పండు, సంధ్య, నదియా, కావ్య, గొల్లపల్లి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు నర్సిహ్మా, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని కురుమేడు గేటు మీద ఉన్న నవోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం స్వపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా జి నవ్య, ఎంపీడీవో గా సిహెచ్ వర్షిత, తహసీల్దారుగా నదియా జహరిన్, కలెక్టర్ గా సాహిస్తా అఫ్రీన్, డీఈవోగా శివశంకర్ గా ఎంఈఓ గా ఏ చింటూ, డిప్యూటీ డీఈవోగా వినయ్ కుమార్‌గా, దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యేగా సుశాంత్ వ్యవహరించారు.. కలెక్టర్, ఎమ్మెల్యేగా నిర్వహించినటువంటి విద్యార్థులు కురుమేడు గేటు మీద ఉన్నటువంటి విజయలక్ష్మి ఫర్టిలైజర్, శ్రీ హనుమాన్ ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి అందర్నీ అబ్బురపరిచారు. షాప్ ప్రొప్రైటర్లు ఆశ్చర్య వ్యక్తం చేసి వారికి బహుమతులు అందజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ అనంతుల జంగయ్య గౌడ్ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఏ వంశీకృష్ణ, పాండు, సంధ్యారాణి, నజియా, కావ్య,మాలతి, విజయలక్ష్మి,మమత తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : గట్టుపల్ మండలంలోని తేరేట్పల్లీ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్వపరి పాలన దినోత్సవంను జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల పాత్రలను పోషించారు. విద్యాశాఖ మంత్రిగా బయ్య నక్షత్ర,ఎమ్మెల్యేగా బొమ్మ వరుణ్, కలెక్టర్గా నీల వైష్ణవి, డీఈవోగా బండారు శివతేజ, ఎంఈఓ బిజిలి భరత్, ఎంపీడీవోగా



చండూర్

దుంప వర్షిత, ఎమ్మార్వో గా ఎర్ర శృతి, హెచ్ఎంగా మద్ది అంజలి, సర్పంచ్ గా పబ్బు అరవింద్ మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాత్రలను పోషించారు.తమ తమ పాత్రలలో ఉత్తమ ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యేగా పాత్ర పోషించిన బొమ్మ వరుణ్ సైకిల్ పై పాఠశాలకు వచ్చి పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.విద్యాశాఖ మంత్రిగా పాత్ర పోషించిన నక్షత్ర పాఠశాలలో మధ్యాహ్న భోజనమును పరిశీలించారు. విద్యార్థుల వేషాధారణలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదావత్ లచ్చిరామ్, ఉపాధ్యాయులు వి.సాయిరాం,పి. నరసింహ, రాణి, మల్లేశం,వెంకటేశ్వర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా సుపరిపాలనా దినోత్సవం నిర్వహించారు . ఈ సందర్భంగా పాఠశాలకు విచ్చేసిన ముఖ్యమంత్రికి పాఠశాల సంబంధించిన ప్రహరీ గోడ లేని విషయం, మరుగుదొడ్ల నిర్మాణం తదితర సమస్యలపై విన్నవించారు. అనంతరం మధ్యాహ్నాం భోజనాన్ని పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు ఎడ్ల బిక్షం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఒకరోజు ప్రధానోపాధ్యాయులుగా దోటి గణేష్, ముఖ్యమంత్రిగా శంకర్, విద్యాశాఖ మంత్రిగా బిందు ఎమ్మెల్యే ఏగా అఖిల్, జిల్లా కలెక్టర్ గా లక్ష్మీ ప్రసన్న,జిల్లా విద్యాశాఖ అధికారిగా సుచిత్ర, తదితర పాత్రలో విద్యార్థులు జీవించారు.పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. అనంతరము విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

మండలంలోని బంగారుగడ్డ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ముఖ్యమంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా, విద్యాశాఖ మంత్రి, జిల్లా కలెక్టర్‌గా వివిధ హెూదాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామలిం గయ్య మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆశయాలకు అనుగుణంగా భవిష్యత్తులో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, జీనత్ సాజిదా, నరేష్ ఎలిజబెత్, యండీ ఖైరొద్దీన్ పాల్గొని విద్యార్థులకు సలహాలు సూచనలు అందజేశారు.

చిట్యాలటౌన్ : మండలంలోని ఏపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల లో శనివారం స్వపరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు..విద్యార్థులు ఉపాధ్యాయులుగా, రాజకీయ నాయకులుగా, జిల్లా అధికారులుగా రకరకాల పాత్రలు పోషించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి న్యాయవాది ఎరసాని జంగయ్య బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వేములపల్లి

వేములపల్లి : మండలంలోని రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు పాఠశాలలో వివిధ ఉపాధ్యాయ, ప్రజాప్రతినిధుల పాత్రలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భూక్య లక్ష్మణ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ఈరోజు ఏ బాధ్యతలు అయితే నిర్వహించారో ఆ బాధ్యతలు భవిష్యత్‌లో కూడా నిర్వహించే విధంగా కృషి చేయాలన్నారు. కష్టపడినప్పుడు కచ్చితంగా ఫలితం వస్తుందని, ఫలితాలను అనుభవించడం కోసం ప్రయత్నం చేస్తూ భవిష్యత్‌లో ఉన్నతపౌరులుగా ఎదగాలన్నారు.స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలుగా హారిక,సీఎంగా ఖుషి, విద్యాశాఖ మంత్రిగా హైందవి, కలెక్టర్‌గా నస్రీన్, డీఈఓగా భవిత, ఎంఈఓగా మమత,ఎమ్మెల్యేగా రాంచరణ్, ఎంపీగా పూజిత, ఉపాధ్యాయులుగా వివిధ హోదాలను నిర్వహించారు. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా వివిధ హోదాల్లో పాత్రలు పోషించిన విద్యార్థులకు గజ్జెల నరేందర్‌రెడ్డి సహకారంతో బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్మోహన్, వినోద్‌కుమార్, అమరేందర్‌రెడ్డి, మైనం కృష్ణయ్య, శ్రీధర్‌కుమార్, లగిశెట్టి చైతన్య, జేబీ లత, నల్లమేకల వెంకయ్య, గుడిపాటి కోటయ్య, విజయనిర్మల, నాగలక్ష్మీ, బాబు పాల్గొన్నారు.

బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పెద్దగూడెం గ్రామంలో శ్రీశ్రీ శ్రీ పార్వతీ సమేత జడల రామలింగేశ్వర స్వామి వారి నాల్గవ వార్షిక బ్రహ్మోత్సవానికి శనివారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండురంగారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం దేవాలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, హాలియ మున్సిపల్ వైస్ చైర్మెన్ నల్లగొండ సుధాకర్, పిట్టల శంకర్, కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, వినయ్ రెడ్డి, పాతనబోయిన సురేష్, గజ్జల నాగార్జున రెడ్డి, సతీష్, ఉడుతూరి శ్యాంసుందర్ రెడ్డి, చామల రామకృష్ణారెడ్డి, బ్రహ్మం, అనుముల కోటేష్, గజ్జల శివానంద రెడ్డి, ఇస్రం లింగస్వామి, మల్లిఖార్జున చారి, సక్కు, డాక్టర్ శామ్ రెడ్డి లింగారెడ్డి, చెన్ను కోటిరెడ్డి, మాజీ సర్పంచులు కూన్ రెడ్డి మల్లారెడ్డి, దయాల లక్ష్మీ పవన్,అచ్చిరెడ్డి,సుబ్బారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చందా నాగిరెడ్డి,శ్యామ్ సుందర్ రెడ్డి, ఉడుతరి నారాయణ రెడ్డి, వెంకటయ్య, పోశం కోటిరెడ్డి, దేవాలయ ధర్మకర్త గుర్రం శంకర్ నాగలక్ష్మి కూన్ రెడ్డి రాంరెడ్డి, నడ్డి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గుర్రం వెంకట్‌రెడ్డికి పితృవియోగం

చందూరు: బీఆర్ఎస్వీ జిల్లా కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడ్డికి ఆదివారం పితృవియోగం జరిగింది.తన స్వగ్రామైన మండలంలోని శిర్దదేవపల్లి గ్రామానికి చెందిన గుర్రం నర్సమ్మ (75) కొంతకాలం ఆరోగ్యం బాగాలేక ఆమె మృతి చెందింది.ఈ సందర్భంగా సీపీఐ శ్రేణులు జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం , ఆదిరెడ్డి, నల్లరాజు రామలింగయ్యసతీష్, దోటి వెంకన్న, బొడ్డు వెంకన్న, కావలి యాదగిరి, మల్లిగా యాదయ్య వివిధ పార్టీల నాయకులు ఆమెకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అంత్రక్రియలో పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా సమావేశాన్ని జయప్రదం చేయండి

నిడమనూరు: షెడ్యూల్డ్ కులాల ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ త్వరాలోనే జరుగుతుందని దానికి మాదిగ,ఉప కులాలు పోరాటానికి ఫలితం వస్తుందని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బొజ్జ చిన్నమాదిగ అన్నారు.మారుపాక గ్రామంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈనెల 19న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నల్లగొండ పట్టణంలోని జేఎస్ఎం ఫంక్షన్‌హాల్‌లో జరుగు నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు.నిడమనూరు మండలపరిధిలోని ఎమ్మార్పీఎస్ అనుబంధసంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు చిత్రంప్రసాద్,మారుపాక గ్రామఅధ్యక్షులు చిత్రం శంకరయ్య మాదిగ,ఇస్రా వెంకటేశం, చిత్రంఆరోగ్యం, చిన్నపెద్దులు సంపత్‌కుమార్,చిత్రం సైదులు, వెంకటయ్య,దుర్గయ్య, సోమయ్య కృష్ణయ్య, ఏసు, చంద్రయ్య, చిత్రంపెద్దులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కట్టంగూర్

పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం డైరీ క్యాలెండర్ ను శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జిల్లా ముదిలింగయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గుగులోత్ ప్రసాద్ ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు,ఎంఈఓ మేక నాగయ్యపిఆర్టియు మండల శాఖ అధ్యక్షుడు కొండా శంకర్, ప్రధాన కార్యదర్శి సముద్రాల నారాయణ, మండల గౌరవ అధ్యక్షుడు శ్రీ గుండగోని వీర్ గౌడ్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శ్రీ కందుల లాజరస్, అశోక్, అనంతుల వెంకటేశ్వర్లు,రాష్ట్ర కార్యదర్శి శ్రీ అబ్బగోని రాజేందర్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ వెంకటేశం,మండల అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్,మండల కార్యదర్శి వేములకొండ వెంకటేశ్వర్లు, అబ్బగోని సైదయ్య పాల్గొన్నారు.

ప్రేమించిన అమ్మాయి మోసంచేసిందని యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ -భూదాన్‌పోచంపల్లి

ప్రేమించిన యువతి తనని కాదని ఇంకొకరిని ప్రేమిస్తుంటే అది చూసి తట్టుకోలేక పెట్రోలు పోసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం పురపాలక కేంద్రంలోని పద్మనగర్ కాలనీలో చోటుచేసుకుంది. యువకుడు చెప్పిన మరణ వాంగ్మూల్యం ప్రకారం..పద్మనగర్ కాలనీలో చెందిన చిక్క రాకేష్ 22 హొటల్ మేనేజ్‌మెంట్ పూర్తి చేసి హైదరాబాదులో ప్రముఖ హోటల్లో వెయిటర్ గా పని చేస్తూ ఉండగా గత ఆరేళ్ళగా పదవ తరగతి స్నేహితురాలు అయిన ఒక యువతిని గాఢంగా ప్రేమిస్తూ ఎంచుకుంటున్నారు. రాకేష్ స్నేహితుడైన దేవరాయ నితిన్‌తో స్నేహితంగా ఉండగా ఇరువురు కలిసి తరచూ రాకేష్ నితిన్ బండిపై కూర్చోబెట్టి తీసుకెళ్ళడంగా ఇదే అదనుగా భావించిన నితిన్ రాకేష్ లేని సమయంలో యువతిని ప్రభువుల పెట్టి నాతో ఎందుకు స్నేహం చేయాలని లవ్ ప్రపోజ్ చేయగా యువతీ కూడా ప్రేమించిన యువకుడిని కాదని దొంగ చాటుగా రెండు ప్రేమ వ్యవహారాలు నడపడం ఉండగా ఈ నెల ప్రేమికుల దినోత్సవం రోజు ఇది తెలుసుకున్న రాకేష్ రాత్రి 9 గంటలకు యువతీని ప్రశ్నించారు. ఎంతోగా ప్రేమించిన నన్ను మోసం చేయడం భావ్యం కాదనగా యువతి చేయి చేసుకుంది. ఇదే కోపంలో రాకేష్ స్నేహితుడైన నితిన్ ప్రశ్నించాడు. నీకెందుకురా అని చేయి చేసుకోవడంతో దాంతో మనస్థాపానికి గురైన రాకేష్ రాత్రి 12 గంటల సమయంలో ఇంట్లో వాళ్ళను లేపాడు. వారిని ఒక రూంలో వేసి గొళ్లం పెట్టి తాను ఆత్మహత్య చేసుకుంటున్న తనను ప్రేమించిన నమ్మినవాళ్లే నన్ను మోసం చేశారని పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నారు. .చికిత్స పొందుతూ శనివారం గాంధీ ఆసుపత్రిలో మృతిచెందాడు. జడ్జి చెప్పిన మరణ వాంగ్మూల్యం ప్రకారం నన్ను నమ్మినవాళ్లే నితిన్ లిఖిత మోసం చేశారని దానికి కారణంగానే నేను ఆత్మహత్య చేసుకున్నానని ఇచ్చారు.ఎస్ఐ భాస్కర్ రెడ్డి కేసు నమోదు చేసుకొని పంచనామ నిర్వహించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

ప్రభుత్వాస్పత్రిలో మందుల సరఫరాకు చట్టబద్ధంగా టెండర్ వేయాలి

- మాల మహానాడు జాతీయ నాయకులు గోలి సైదులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ జిల్లా కేంద్ర కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలోసరఫరా చేసే మందులకు చట్టబద్ధంగా టెండర్ వేయాలని మాల మహానాడు జాతీయ నాయకులు గోలి సైదులు డిమాండ్ చేశారు. శనివారం ఆయన అదనపు కలెక్టర్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందులసరఫరాకు సంబంధించి లావాదేవీలు పారదర్శకంగా ఉండాలని, పారదర్శకత అనేది ప్రజలందరూ చూసే విధంగా నోటీస్ బోర్డ్ లో ఉంచాలని డిమాండ్ చేశారు. న్యాయబద్ధంగా మందులను సరఫరా చేసిన వక్తి అన్ని రకాల బిల్లులు, ఓచర్లు, రసీదులు, ఆడిట్ రిపోర్టులు కూడా సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన వ్యక్తులకు ఇవ్వకుండా దాటవేస్తూ సూపరిడెంట్ పైన కూడా ఒత్తిడి తెచ్చాడని ఆరోపించారు. టెండర్లు ఐదు నెలల్లో ముగుస్తున్నదని, మధ్యలో ఎలక్షన్లు ఆ కాలం లోనే టెండర్ కాలం ముగిసే అవకాశం ఉన్నందున వేసే టెండర్ లోను తనకు మాత్రమే అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతోనే సూపరిడెంట్ కు డబ్బులు ఇచ్చాడని పేర్కొన్నారు. మందుల సరఫరాకు సంబంధించి రాపోలు వెంకన్న సరఫరా చేసిన మొదటి నుండి ఈ సంవత్సరం వరకు జరిగిన లావాదేవీల పై మొత్తం చట్టబద్ధంగా ఎంక్వయిరీ చేసి ఆ ఇంక్వైరీలో తేలిన నిజ నిజాలను, నిర్ధారణను బట్టి బాధ్యులైన వారిపై సిఆర్పిసి, ఐపిసి సెక్షన్ల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదనపు కలెక్టర్ ను కలిసిన వారిలో గోలి సైదులు, కొత్తపల్లి అశోక్ తదితరులు ఉన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణము వైదేహి టౌన్ షిప్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ జన్మదినం సందర్భంగా మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యములో మిర్యాలగూడ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి భారీ కేకు కట్ చేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులకు, శ్రేణులకు కేకు తినిపించి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ గారు నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో ఆనందంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, డీసీఎంఎస్ ఛైర్మన్ దుర్గ%ే%పూడి నారాయణ రెడ్డి, మాజీ రైతు బంధు జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, జడ్పీ కో-అప్షన్ సభ్యులు మోహసిన్ అలీ, మాజీ వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, మాజీ ఛైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్, ఎంపీపీ బాలాజీ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, చౌగాని బిక్షంగౌడ్, పట్టణ పార్టీ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు షెహనాజ్ బేగం, పట్టణ పార్టీ మహిళా అధ్యక్ష, కార్యదర్శి పెండ్యాల పద్మ, కోదాటి రమా, మాజీ ఎంపీపీ జానయ్య, కరీం, కౌన్సిలర్లు ఇలియాస్, వజ్రం, సాధినేని శ్రీనివాసరావు, వడ్డేపల్లి శ్రీనివాస్, మన్నెం శ్రీనివాస రెడ్డి,వశ్య శ్రీనివాస రెడ్డి, భీమలానాయక్, మాజీద్, ఐల వెంకన్న, బాసాని గిరి, ఆయిల్ శ్రీను, శ్రావణ్రెడ్డి, గోవిందరెడ్డి, నాయకులు చంటి, నల్లగ%ే%తుల నాగభూషణం, యేసు, మిర్యాల మధుసూదన్, పంగాల క్రాంతి, సచిన్, చిర్ర మల్లయ్య యాదవ్, మాజీ సర్పంచ్లు మజ్జిగపు పద్మ సుధాకర్ రెడ్డి, దుండిగాల శ్రీనివాస్, పేరాల కృపాకర్రావు, చిర్ర మల్లేష్, జెర్రిపోతుల గిరిబాబు, చింతల వెంకటేశ్వర్లు, కొండాపురం బ్రదర్స్, అంజి, కామిశెట్టి శ్రీను, చామర్తి వెంకటేశ్వర్లు, అలుగుబెల్లి నాగరాజు, వీరనాయక్, రాము, ప్రభాకర్రావు, రామవతారం, రామసింగ్,రవీందర్ నాయక్ మాలవత్, పట్టణ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దినేష్ యర్రమల్లా, తీరంశెట్టి కోటేశ్వర రావు, కిషన్ నాయక్, వినోద్, అసీమ్, డీసీఎం శేఖర్,జక్కు నాగేశ్వర రావు,వద్యయ్య, బిక్షా నాయక్, రవినాయక్, సంజీవరెడ్డి, సురేష్ నాయక్, సింగన్న, ముత్యయ్య, శ్రీహరి, సైదానాయక్, చదుర్ల శ్రీనివాస్, తుమ్మల ఏడుకొండలు, గౌతం, వాజీద్, గంగాధర్, రాజు పాల్గొన్నారు.

తిరుమలగిరి: మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు తిరుమలగిరి ,మున్సిపల్ వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్‌బాబు,పీఏసీఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్ ,బీఆర్ఎస్ నాయకులు దూపటి రవి, సంకేపల్లి నరోత్తంరెడ్డి,యాకోబునాయక్, కందుకూరి బాబు, పనికిరయాదగిరి, బర్లవెంకన్న, చిలుకల లింగయ్య,పి.వెంకన్న,గుండెపురి మాజీ సర్పంచ్ భిక్షం,పాకవెంకన్న,ఎర్ర శ్రీనివాస్, దయాయాదవ్, మద్దెల చిన్ని,తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: మండలకేంద్రంలోని అనంతారం క్రాస్‌రోడ్ వద్ద మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మామిడి అనిత, బీఆర్ఎస్‌మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్,పీఏసీఎస్ చైర్మెన్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆంధ్రాకు తరలిస్తున్న 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం, వాహనం పట్టివేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలంలో శనివారం తెల్లవారుజామున ఆంధ్రకు అక్రమంగా పి డి ఎస్ బియ్యాన్ని రవాణ చేస్తున్న వాహనాన్ని పోలీసులు వెంటాడి పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం తెల్లవారుజామున నార్కట్పల్లి- అద్దంకి రహదారిపై గస్తీ నిర్వహిస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా వాహనం కనిపించడంతో వాహనాన్ని నిలిపివేయాలంటూ కోరినప్పటికీ, డ్రైవర్ వాహనాన్ని అదే స్పీడ్ తో పారిపోయేందుకు ప్రయత్నించగా వెంటాడిన పోలీసులు వాడపల్లి శివారు ప్రాంతంలో వాహనాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించగా, కదులుతున్న వాహనం నుండి డ్రైవరు కిందకు దూకి పారిపోయాడు. తమ పైకి దూసుకు వస్తున్న వాహనాన్ని తప్పించుకునేందుకు పోలీసులు పక్కకు జరగగా సమీపంలోని చెట్టును ఢీకొని వాహనం నిలిచిపోయిందని సమాచారం. ఈ వాహనం మిర్యాలగూడ మండలంలోని రాయినిపాలెం గ్రామానికి చెందిన బొలెరో వాహనంగా తెలిసింది.అందులోని 30 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని, వాహనాన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఇరుగు రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతామని, నేరస్తులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

వాడపల్లి పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన డీఎస్పీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నూతన డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్ రాజు శనివారం వాడపల్లి పోలీస్ స్టేషన్ ను, సరిహద్దు చెక్ పోస్ట్ లను పరిశీలించారు. అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని, ఎలాంటి అక్రమ దందాలు ముఖ్యంగా పిడి ఎస్ బియ్యం, గంజాయి, మద్యం రవాణా జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలు పునరుద్ధరించాలని, సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. ఆయన వెంట రూరల్ సీఐ వీరబాబు, ఎస్సై ఇరుగు రవికుమార్,సిబ్బంది ఉన్నారు.



విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

నవతెలంగాణ-చింతపల్లి

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే కళాశాలకు మంచిపేరు వస్తుందని, అప్పుడే విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదుగుతారని భారతి జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కరస్పాండెంట్ సూదనమోని హనుమంత్ అన్నారు. శనివారం చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్ నగర్ పట్టణంలో భారతి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు బాల, బాలికలు నృత్యాలు పాటలు పాడారు.దేశభక్తి గీతాలతో పలువురు ఆకర్షించారు. ప్రతి ఒక్కరూ భారతీయ సంస్కృతికి అద్దంపట్టేలా ఉన్నారని, ప్రతి ఒక్కరు అభివర్ణించారు.విద్యార్థులు క్రమశిక్షణ తోటి ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే ఉన్నతమైన స్థానాలకు ఎదుగుతారని పలువురు కొనియాడారు. ఈ యొక్క సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న వారికి కాలేజ్ మెమెంటోలను అందజేశారు.వార్షికోత్సవానికి చీఫ్ గెస్ట్ ఆంజనేయులు పాండురంగారావు శేఖర్‌గౌడ్ లను ఆహ్వానించారు. వారిని శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎస్ హనుమంత్, వైస్ ప్రిన్సిపాల్ కడారి అంజయ్య, డైరెక్టర్ ధనలక్ష్మి, కవిత కళాశాల సిబ్బంది శంకర్, వెంకటేష్, గిరి ప్రసాద్, పెద్దయ్య పాల్గొన్నారు.